




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 8 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 199 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## గల్ఫ్ మృతులకు ఎక్స్‌గ్రేషియా




## హైదరాబాద్ అంటేనే రాక్స్.. లేక్స్.. పార్క్

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




# మూసీ నదిలోకి మురికి పోనియ్యం



- రూ.17,000 కోట్లతో సీవరేజ్ ప్రాజెక్టు.. అమృత్ 2 కింద సాయం చేయండి
- 7,444 కిలోమీటర్ల మేర సివరేజ్‌ల నిర్మాణం
- 27 మునిసిపాలిటీలు కలిపి మాస్టర్ ప్లాన్
- మెట్రో రెండో దశ భారం సగం భరించాలి
- కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- సివరేజ్ డీపీఆర్‌ను అందజేసిన ముఖ్యమంత్రి
- వరద నష్టం పనులకు రూ.5438 కోట్లివ్వండి
- ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీమ్ జిల్లాల్ని
- నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించండి
- విభజన సమస్యలను పరిష్కరించండి
- హెూంమంత్రి అమిత్ షాకు రేవంత్ విజ్ఞప్తి

2 లో

## టీజీఈఆర్‌సీ చైర్మన్‌గా జస్టిస్ నాగార్జున్!

- నియామకానికి సీఎం రేవంత్ అంగీకారం
- 29న బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్, అక్టోబరు 7: తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) చైర్మన్‌గా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దేవరాజు నాగార్జున్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సంబంధిత ఫైలుపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే సంతకం చేయగా.. త్వరలోనే ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తికి చెందిన జస్టిస్ నాగార్జున్... వనపర్తి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్, ఆర్ఎల్‌డీ కాలేజీలో బీఎస్సీ, గుల్బర్గాలోని ఎస్ఎసఎల్ కాలేజీ లో ఎల్ఎల్‌బీ చదివారు. అంతర్జాతీయ న్యాయ శాస్త్రంపై ..

వివరాలు 2లో...

# హైదరాబాద్ సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చండి..

న్యూఢిల్లీ,అక్టోబర్7(ఆర్ఎన్ఎ):హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ఎ÷–లాన్ ను(సీఎస్ఎంపీ) అమృత్ 2.0లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థనే ఉందని, అది ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ప్రజల జీవన ప్రమాణాలు ప్రపంచ స్థాయి నగరంలో మాదిరి ఉండాలంటే నగరంతో పాటు సమీప మున్సిపాలిటీల్లో 100 శాతం ద్రవ వ్యర్థాల శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని కలిపి 7,444 కి.మీ.మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్ రూపొందించినట్లు ఖట్టర్‌కు సీఎం తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.



## మాల్దీవుల పర్యటనకు రండి!

- భారతీయులకు ముయిజ్జు విజ్ఞప్తి.. మాల్దీవుల్లో రూపే కార్డు సేవలు ప్రారంభం



న్యూఢిల్లీ, అక్టోబరు 7: తమ దేశంలో పర్యటనకు రావాలని మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారతీయులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీపై మాల్దీవుల మంత్రుల వివాదాస్పద వ్యాఖ్యలు, భారత్‌తో విభేదాలతో తమ పర్యాటక ఆదాయం పడిపోయిన నేపథ్యంలో ఆయన ఈ పిలుపునిచ్చారు. ఐదు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం భారత్‌కు వచ్చేసిన ముయిజ్జు, సాజిదా దంపతులు సోమవారం రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. అంతకుముందు వారికి రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఘనస్వాగతం పలికారు. తర్వాత ప్రధాని మోదీతో ముయిజ్జు ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

వివరాలు 2లో...

## బహుజన హక్కులు కాపాడతాం

- ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉన్నప్పుడే అందరికీ సమాన హక్కులు : రాహుల్
- దళిత కుటుంబంతో కలిసి వంట చేసిన వీడియోను పంచుకున్న నేత



న్యూఢిల్లీ, అక్టోబరు 7: భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ పరిరక్షిస్తుందని, రాజ్యాంగం ద్వారా బహుజనులకు లభించిన హక్కులను కాపాడుతుందని ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ ఉద్ఘాటించారు. అయితే, సమాజంలోని ప్రతి ఒక్కరూ సోదరభావ స్ఫూర్తితో మెలిగినప్పుడే రాజ్యాంగం..

2లో...

# నక్సలైట్లతో అంతిమ యుద్ధం



న్యూఢిల్లీ, అక్టోబర్ 7: నక్సలైట్లతో యుద్ధం అంతిమ దశలో ఉందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి సమాజంలోని చివరి వ్యక్తికీ చేరాలంటే నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడం అవసరమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాల సహకారంతో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించగమని విశ్వాసం వ్యక్తం చేశారు. గత కొద్ది సంవత్సరాల్లో 24 మంది నక్సల్ అగ్రనేతలతో పాటు ఎన్నో దళాలను మట్టుబెట్టామన్నారు. రెండు రోజుల క్రితం 31మంది మావోయిస్టుల ఏరివేతను ఆయన ప్రస్తావిస్తూ..

- 2026 మార్చి నాటికి నక్సలిజం నిర్మూలన.. త్వరలో మావోయిస్ట్ రహిత రాష్ట్రంగా ఛత్తీస్‌గఢ్
- నక్సలైట్ల ఏరివేతలో తెలంగాణ, ఏపీ సంపూర్ణ సహకారం
- సీఎంల సమావేశంలో అమిత్ షా

2 లో

# మూసిని ప్రక్షాళన చేస్తాం

ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలబెడతాం.

మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నాం. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల
దుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం

"నదుల పేర్లను ఎంతోమంది తమ పిల్లలకు పెట్టారు. చాలా మందికి గంగ, యమున, కావేరి పేర్లు ఉంటాయి. మూసీ పేరును ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు పెట్టుకున్నారా? మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడింది. ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్లు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా? మల్లన్నసాగర్ పేరుతో రైతులను బలవంతంగా ఖాళీ చేయించారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తాం. మూసీ పరివాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా? నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు ఇవ్వండి. భారాస పార్టీ నిధులు రూ.1500 కోట్లు దాటాయి. 2014కు ముందు భారాస ఖాతాలో ఉన్నదెంత.. ఇప్పుడెంత? పదేళ్లలో భారాస ఖాతాలోకి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి?" అని సీఎం ప్రశ్నించారు.

# హైదరాబాదీలకు శుభవార్త..

విధించిన ఆలస్య రుసుము, వడ్డీని మాఫీ చేస్తూ వన్టైం సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీ ఎస్)ను ప్రకటించింది. బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీచేశారు. దసరా పురస్కరించుకొని ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకురాగా... ఈనెల 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

బకాయిలు తగ్గించేందుకు..
వాటర్ బోర్డులో నీటి బకాయిలు అంతకంతకూ పెరిగిపోతుండటంతో వాటిని తగ్గించేందుకు ఓటీఎస్ ను అమలు చేయాలని వాటర్ బోర్డు గతనెల 19న ప్రభుత్వానికి లేఖ రాయగా, అందుకు అనుమతులిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువరిం చింది. ఓటీఎస్ కింద వినియోగదా రులు తమ బకాయిలను ఎలాంటి
ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లిం చవచ్చు. ఈ పథకాన్ని గతంలో 2016లో, మళ్లీ 2020లో అమలుచేశారు. ఒక్కో విడతలో రూ.400 కోట్లకుపైగా బకాయిలు వసూలు య్యాయి. అయితే నీటి బిల్లుల బకా యిలపై వడ్డీ మాఫీ కోసం అధికా రుల స్థాయిని బట్టి పరిమితి నిర్ణయించారు. మేనేజర్ స్థాయిలో రూ.2000 వరకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.2001 నుంచి రూ.10,000 వరకు, జనరల్ మేనే జర్ స్థాయిలో రూ.10,001 నుంచి రూ.1,00,000 వరకు, చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.1,00,001 నుంచి అంతకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాటర్ బోర్డు ఎండీ ఆశోక్ రెడ్డి వినియోగదారులకు సూచించారు.

ఓటీఎస్ నిబంధనలు ఇలా..

ఓటీఎస్ ఈనెల 31 వరకు మాత్రమే అమల్లోఉంటుంది.
నల్లా కనెక్షన్ యాక్టివ్ ఉన్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
గతంలో ఓటీఎస్ ను వినియోగించుకోని వారు.. ఒకేసారి బిల్లు చెల్లిస్తే అలస్య రుసుము, వడ్డీ మాఫీ అవుతాయి.
ఒకవేళ గతంలో ఓటీఎస్ ను వినియోగించుకుంటే 50% మాఫీ అవుతుంది.
ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వారు భవిష్యత్తులో 24 నెలలపాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని ఆఫిడవిట్ ఇవ్వాలి.

### మావోయిస్టు సమస్య రూపుమాపడమే లక్ష్యంగా

# హైలెవెల్ మీటింగ్..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6**
కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో సోమవారం ( అక్టోబర్ 7, 2024 ) మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సమీక్ష సమావేశం జరగనుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో నిర్వహించనున్న ఈ మీటింగ్ కు తెలంగాణ, ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్, మధ్యప్ర దేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీఎస్ లు, డీజీపీ హాజరుకానున్నారు. 2026 నాటికి మావోయిస్టు సమస్య రూపుమాపడమే లక్ష్యంగా ఈ సమీక్ష సమావేశంలో చర్చించనున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ( అక్టోబర్ 6, 2024 ) రాత్రికే ఢిల్లీ చేరుకోనున్నారు. రెండ్రోజుల కిందట ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అభయారణ్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగ స్వామ్యంపై చర్చించే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

గతేడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. దీంతో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే కేసీఆర్ మాత్రం తన ఫామ్ హౌస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. అసెంబ్లీ సమావేశాలు హాజరు కాలేదు. సరికదా.. ఎమ్మెల్యేగా ప్రతిపక్షనేతగా గజ్వేల్ నియోజకవర్గంలో సైతం ఆయన పర్యటించలేదు.

# కేసీఆర్ కనిపించడం లేదు..

## గజ్వేల్ పీసీలో ఫిర్యాదు

**గజ్వేల్, అక్టోబర్ 6 (అక్షరం న్యూస్)**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనిపించడం లేదంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు.. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆచూకీ తెలుసుకుని నియోజకవర్గ ప్రజల ముందుకు తీసుకు రావాలని పోలీసులకు చేసిన ఫిర్యాదులో స్పష్టం చేశారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ మీరెక్కడ ఉన్నారని ప్రశ్నించారు. వారం రోజుల్లో జాడ తెలుపక పోతే.. తామే కేసీఆర్ ఆచూకీ తెలుసుకునేందుకు రంగంలోకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు.
ఎన్నికల్లో గెలిచి దాదాపు పది మాసాలు అవుతున్నా.. నేటికి గజ్వేల్ నియోజకవర్గంలో మీ జాడ లేదంటూ కేసీఆర్‌కు సూచించారు. ఎమ్మెల్యేగా మీ బాధ్యతలను మరిచవా కేసీఆర్? అని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును వేతనంగా తీసుకుంటున్నావంటూ ఈ సందర్భంగా కేసీఆర్‌కు శ్రీకాంత్ రావు గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల కాలిలో ముల్లు దిగితే పంటితో తీస్తనన్నావు కదా.. ఆ విషయం మరిచారా? అంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు చురకలంటించారు. మీ యోగ క్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత నిన్ను గెలిపించిన ప్రజలకు ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.
మాజీ సీఎం కేసీఆర్ ఆచూకీ తెలుసుకుని ప్రజలకు తెలపాలని పోలీస్ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పనులు అసంపూర్తిగా మిగిలాయని ఆయన తెలిపారు. వాటి గురించి ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నిస్తారని ప్రశ్నించారు. పోలీసుల నుంచి సమాచారం రాకుంటే ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి నేరుగా వెళ్లి.. కేసీఆర్‌ను సందర్శించి యోగక్షేమాలు తెలుసుకుంటామని టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు పేర్కొన్నారు.
ఈ విలేకర్ల సమావేశంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్యారం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బాబ, ములుగు మండలం నరసింహారెడ్డి, నల్ల శ్రీను, శేఖర్, జగదేపూర్ మండల నాయకులు బరిగల నర్సింహులు, భువనగిరి రాజు, రతన్, స్వామి, రవి, క్యాసారం బాబా, నాయిని తిరుపతి, గిరిమల్లె రాజు, బాలయ్యగారి రాజు గౌడ్, షేర్ల భాస్కర్, ఫణి కుమార్, కరుణాకర్ రెడ్డి, భాస్కర్, మన్నె కృపానందం, జాలిగామ శ్రీనివాస్, రాజిరెడ్డిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



గతేడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. దీంతో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే కేసీఆర్ మాత్రం తన ఫామ్ హౌస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. అసెంబ్లీ సమావేశాలు హాజరు కాలేదు. సరికదా.. ఎమ్మెల్యేగా ప్రతిపక్షనేతగా గజ్వేల్ నియోజకవర్గంలో సైతం ఆయన పర్యటించలేదు. మరికొద్ది రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల జరిగిన ఏడాది కావస్తుంది. ఆయన మాత్రం ఎక్కడ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో కేసీఆర్ ఆచూకి కోసం ఫిర్యాదు చేశారు.

## లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**ఉప్పల్ అక్టోబర్ 6**
ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన ఉన్న వెలుగు గుట్టలో కొలువు తీరిన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మ వారు దేవీ శరన్నవ రాత్రులలో భాగంగా ఆదివారం అమ్మ వారు లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మ వారికి పంచామృత అభిషేకము, షోడశ ద్రవ్యాలతో అభిషేకము, విశేష అలంకారము, సుహాసినులతో సామూహిక కుంకుమ అర్చనలు, 18 రకాల విశేషమైన మంగళ హారతులు తీర్థప్రసాద వితరణ అత్యంత భక్తి శ్రద్ధలతో విశేషమైన భక్తుల సమక్షంలో జరిగినాయి. అనంతరం చండీ హోమం విశేషంగా జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతీ మహా మంగళహారతి జరిగినది. అనంతరం దాతలచే అన్న ప్రసాద వితరణ ఆ జగన్మాత ప్రసాదంగా భక్తులకు అందించడం జరిగినది.సాయంత్రం 6 గంటలకు ప్రదోష అర్చనలో శ్రీచక్రానికి తులసీదళాలతో అర్చన జరిగినది. అనంతరం అమ్మ వారి ఊంజల్ సేవ తీర్థప్రసాద వితరణ విశేషమైన భక్తుల నడుమ విశేషంగా జరిగినది.ఈ విశేష కార్యక్రమాలను దేవాలయ కార్య నిర్వహణ అధికారి, జన్ని రఘు, గొరిగే మల్లేష్ (ఎ.జి.పి.), రుక్మపాల్ రెడ్డి , విజయ్ కుమార్, సంతోష్ , నవీన్ , సూర్య ప్రకాష్ , గీతాంజలి, లక్ష్మీ , కవిత అత్యంత భక్తి శ్రద్ధ లతో పాల్గొన్నారు. అమ్మ వారు రేపు కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాం : ఒవైసీ అసదుద్దీన్

నిజామాబాద్ ప్రతినిధి, : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మోదీ ప్రభుత్వం మైనారిటీలపై చట్టాలు తీసుకొచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హైదరాబాద్ ఎంపీ ఒవైసీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. దేశంలోని 90 శాతం మసీదులకు ఎలాంటి యాజమాన్యాన్ని రుజువు చేసే పత్రాలు లేవని తెలిపారు. వక్ఫ్ బిల్లు సవరణ బిల్లు చట్టంగా మారితే మసీదులు, ఇతర ముస్లిం మతస్థలాలను లాక్కుంటారని ఆరోపించారు.
ఒక్కసారి ముస్లింలు ఒక స్థలాన్ని ప్రార్థన స్థలంగా ఉపయోగించడం ప్రారంభిస్తే.. ఆ స్థలం శాశ్వతంగా ముస్లింల ఆస్తిగా మారుతుందని%%. ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఆ నిబంధనను మారుస్తుందని వెల్లడించారు. యువతలో మార్పు రావాలని పిలుపు నిచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా మన నాయకుడు గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. తద్వారా మన సమస్యలపై గొంతేతి పోరాడడానికి వీలుగా ఉంటుందన్నారు.

పాలస్తినాపై జరుగుతున్న దాడులపై కండన..
పాలస్తీనాపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 40 వేలకు పైగా కుటుంబాలు మృత్యువాత పడ్డాయని వాపోయారు. సంవత్సరం పైగా పాలస్తీనా పై దాడులు జరుగుతున్న పట్టించుకోవ డంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
నిరుపేదల ఇల్లు కూలగొట్టడం ఏమిటి?

కొత్తగా నియమితులైన కాంగ్రెస్ రాష్ట్ర రథసారధి మహేశ్ కుమార్ గౌడ్‌ను ఒవైసీ శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలు ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరూ గ్యారెంటీ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ చూపాలి కానీ నిరుపేదల ఇళ్లను కూల్చివేయడంపై మండిపడ్డారు. అభివృద్ధి పేరిట ఎందరో మంది నిరుపేద కుటుంబాలను రోడ్డున వేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తెచ్చిన యాక్టులో వచ్చిన నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బఫర్ జోన్ లో ఉన్న సచివాలయం ట్యాంక్ బండ్ సంగతేంటి?
తెలంగాణ నూతన సచివాలయం, ట్యాంక్ బండ్ ప్రాంతం, ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన విగ్రహాలు, ఈ ప్రాంతం మొత్తం బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని.. అయితే వీటిని కూడా తొలగిస్తారా లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అనే విషయంపై స్పష్టత ఇవ్వకపోతే పేదల ఇళ్లను ఎలా కూల్చివేస్తారని అన్నారు.

రాబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో సత్తా చాటుతాం..
త్వరలో రాబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో సత్తా చాటుతామని ఓవైసీ ధీమా వ్యక్తం చేశారు. మహమ్మద్ ప్రవక్త పై చేసిన వాక్యాలను ఖండిస్తూ మహారాష్ట్రలో నిర్వహించిన ర్యాలీని చూసి ప్రధాని మోదీ, అమిత్ షా, బిజెపి ప్రభుత్వం తీవ్ర ఆందోళనకు గురైందని ఎద్దేవా చేశారన్నారు. మోదీ ప్రభుత్వం తీరు మార్చుకోవాలని ఓవైసీ హెచ్చరించారు.

## కాంగ్రెస్ అంటేనే గోల్డెన్ గ్యారంటీ..

మహారాష్ట్ర సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని విమర్శించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలకు అక్టోబర్ 6న రేవంత్ రెడ్డి లిఖిత పూర్వకంగా తన ఎక్స్ లో బదులిచ్చారు. 27 రోజుల్లోనే 22 లక్షల 22 వేల 67 మంది రైతులకు 17 వేల 869 కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. 2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతు రుణాలు త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు రేవంత్ .

## యాదాద్రికి పోటెత్తిన భక్తులు

ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటలు, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రసాద విక్రయశాల, శ్రీసత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్ స్టాండ్‌లో రద్దీ నెలకొంది.

### పదేండ్లలో కేసీఆర్ ఏనాడైనా

## సెక్రటేరియట్‌కు వచ్చారా..?

70 ఏండ్ల కిత్రం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన సాగర్ డ్యామ్ చెక్కుచెదరలేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం మూడేండ్లకే కుప్పకూలిపోయిందని విమర్శించారు. దేశానికి వెన్నుముక లాంటి వాళ్లు ఇంజినీర్లని.. మీరంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని పని చేయండని సూచించారు. మీరు కట్టిన ప్రాజెక్టులు వందల ఏండ్లైనా కూలొద్దన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తుంటే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై ఫైర్ అయ్యారు.

ఇక, మేం ఇచ్చిన నోటిఫికేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంటుందని బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలకు కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చింది మీరే అయితే.. మరీ నియామక పత్రాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథలో ఏఈఈలుగా సెలక్ట్ అయిన 1473 మందికి ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామకపత్రాలు అందజేశారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్

## రెసిడెన్షియల్ స్కూళ్లు

గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నాం. త్వరగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో వసతులు సరిగా లేవు. రాష్ట్రవ్యాప్తంగా 1,023 స్కూళ్లు ఉండగా.. వాటిలో ప్రస్తుతం 600కు పైగా సొంతభవనాలు లేవు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ ఏడాది రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తాం"అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## జిల్లాల గ్రంథాలయ సంస్థలకు ఛైర్మన్లు వీళ్లే...

**హైదరాబాద్, అక్టోబర్ 6**
తెలంగాణలోని పలు జిల్లాల గ్రంథాలయ సంస్థలకు ఛైర్మన్లను నియమించింది ప్రభుత్వం. నిర్మల్ జిల్లాకు సయ్యద్ అర్జుమండ్ అలీ, సిరిసిల్లకు నాగుల సత్యనారాయణ, కరీంనగర్ కు సత్తు మల్లయ్య, రంగారెడ్డి ఎలుగుబంటి మధుసూధన్ రెడ్డి, వనపర్తికి జి.గోవర్ధన్ రెడ్డి, సంగారెడ్డి గొల్ల అంజయ్యను నియమించింది.అటు కామారెడ్డి మద్ది చంద్రకాంత్ రెడ్డి, మెదక్ సుహాసిని రెడ్డి, నారాయణపేట్ విజయ్ కుమార్, నాగర్ కర్నూల్ జి. రాజేందర్, వికారాబాద్ శేరి రాజేశ్ రెడ్డి, మహబూబ్ నగర్ మల్లు నర్సింహా రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాలకు నీలి శ్రీనివాసులను అపాయింట్ చేస్తూ ప్రభుత్వం జీవోలు విడుదల చేసింది.

# లడ్డూ వివాదం. రాజకీయ లబ్ధి కోసమే !

**దారి తప్పిన జన సేనాని.**
**మతాల విభజన వ్యాఖ్యలు.**
**సర్వత్రా చర్చనీయాంశం.**





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),అక్టోబరు 7,అక్షరం న్యూస్.**

**(మహమ్మద్ యూసుఫ్ అలీ.)**

ఈ మద్య కాలం లో తిరుపతి లడ్డు విషయం లో ఆంధ్ర రాష్ట్ర నాయకులు చేస్తున్న హంగామా చూస్తుంటే రాజకీయాలు తమ భవిష్యత్తును కుల మతాలకు కేంద్ర బిందువులు గా మార్చుకున్నాయనిపిస్తుంది. లడ్డు వివాధంలో చిత్తుగా ఓడిపోయిన పార్టీ ను టార్గెట్ చేయడం,ఏదో తప్పు జరిగిందని దీక్షలకు పూనుకోవడం, ఆ తర్వాత హాట్ హాట్ గా ప్రకటనలు చేయడం. సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారడం. ఇదంతా గమనిస్తుంటే ఇదొక రాజకీయ జిమ్మీక్కని.అర్థం అయ్యింది. తిరుపతి లడ్డూ విషయం చాలా సున్నితమైంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలో అతిపెద్ద దేవాలయం. కోట్లాది భక్తుల ఆరద్యా దైవం, ప్రపంచవ్యాప్తంగా భక్తులు దర్శించుకుని తిరుపతి లడ్డూలను కళ్ళకు అద్దుకుని మరి తినే కోట్లాది భక్తుల సెంటిమెంట్ ను ఒక్క సారిగా దెబ్బ తీయడం. రాష్ట్ర ప్రతిష్ట కె భంగం. లడ్డూ విషయం లో నిజంగానే ఆరోపిస్తున్నట్లు జంతు కొవ్వు కలిపారనే అనుమానం ఉంటే రాష్ట్ర, కేంద్ర దర్యాప్తు సంస్థలతో లోతుగా విచారణ జరిపిస్తే నిజమెంటో తెలిసేది. ఆ తర్వత నిజ నిజాలను బహిర్గతం చేస్తూ, ప్రకటన చేస్తే హుందాగా ఉండేధి. దీనికి తోడు సుప్రీం కోర్టు వ్యాఖ్యల' తో విషయం ఇంకా బెడిసి కొట్టి నట్లు అయ్యింది. ఉన్నత న్యాయ స్థానం ప్రశ్న లకు రాష్ట్ర ప్రభుత్వ లాయర్లు సమాధానం ఇవ్వ లేక తిక మక పడటాన్ని సుప్రీం కోర్టు తప్పు పట్టింధి. గత ప్రభుత్వాన్ని దొషులుగా నిలబెట్టే ప్రయత్నంలో సఫలం కాలేక పోయారు,పైగా స్వంత ప్రతిష్ట కోల్పోయారు. పైగా అధికారంలో ఉండి లడ్డూ వివాదంలో ఇతర మతాల వారిని లాగడం, జనాలను రెచ్చగొట్టడం,జనాలు బయటికి రావాలని పిలుపివ్వడం ఏ మాత్రం సమంజసం కాదు.స్వీయ ప్రభుత్వం లో జనాలను రెచ్చగొట్టి బయటికి రావాలని పిలుపివ్వడం దేనికి సంకేతం.? మత ఘర్షణకు ఆజ్యం పోస్తున్నారా అనే అనుమానాలు తలెత్తు తున్నాయి. స్వర్గీయ ఎన్.టి.ఆర్ ఎంతో తెలుగు రాష్ట్రాల్లో మత ఘర్షణలకు చోటు లేకుండా సోదర భావం తో ప్రజలు జీవనం సాగించే విధంగా పరిస్తితులను ఏర్పరిచారు. తెలుగుదేశం, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఆంధ్ర రాష్ట్రాలలో దాదాపుగా మత ఘర్షణలు లేవనే చెప్పుకోవాలి.కానీ పవన్ కల్యాణ్ మళ్ళీ సమాజాన్ని రెండు గా చీల్చి మత కలహాలకు ఆజ్యం పోసెలా ప్రకటనలు చేయడంతో సమాజం విభజింపబడి మతకల్లోహాలు జరిగే ఆస్కారం ఉంది. దేశం లో ఓ మూల న జరిగే కాశ్మీర్, హర్యానా ఎన్నికలను ప్రభావితం చేసేందుకు స్వంత రాష్ట్రం లో చిచ్చు పెట్టుకుంటారా. ! తాను ఏ విలువలను నమ్మి రాజకీయ ప్రయాణం మొదలు పెట్టరో ఆ విలువలు ఎక్కడో వదిలేసి గమ్యం లేని బాటసారిగా భాద్యత రహితంగా ప్రకటనలు చేయడం ఎవరికీ రుచించడం లేదు.చే'గువెరా స్ఫూర్తి అంటూ,భగత్ సింగ్ దారిలో, కమ్యూనిజం బాటలు ఎర్రజెండా మెడలో వేసుకుని, సెక్యులర్ జనసేనాని అంటూ రకరకాల వేషాలతో నిర్దిష్ట ప్రణాళిక, ఎజెండా లేక, ప్రజాధరన పొందలేక పోయారు. అర్ధ రహిత ప్రకటనల తో చివరకు జె.డి.లాంటి విద్యావంతులు కూడ ఇమడలేక తమ దారి తాము చూసుకున్నారు.యువత తమ భవిష్యత్తు ను పవన్ కల్యాణ్ నిర్మిస్తాడనుకుని వెంట నడిచారు. యువత కోసం ఎలాంటి అవకాశాలు కల్పించాలో ఎలా నిరుద్యోగ సమస్య ను అధిగమించాలో ఆలోచించాల్సిన బాధ్యత పవన్ కల్యాణ్ పై ఉంది .ప్రజలు నమ్మి వేసిన ఓట్ల కు న్యాయం చేసేందుకు పని చేయాలి. కొత్తదనమంటే సమాజాన్ని విడగొట్టడం కాదని గ్రహించాలి.పవన్ కల్యాణ్ రాజే న ఈ చిచ్చు ఎలా సుడులు తిరిగి సమాజంలో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సిందే.

# ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా లో ఐఎఫ్టియు విలీన పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు విలీన సభను జయప్రదం చేయండి**

**ఇఫ్టు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, గొల్లపల్లి చంద్రయ్య పిలుపు**



**జ్యోతి నగర్ అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా లో ఐఎఫ్టియు విలీనం అవుతున్న సందర్భంగా ముద్రించిన వాల్ పోస్టర్లను సోమవారం

ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద, పెద్దంపేట గ్రామ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి గొల్లపెల్లి చంద్రయ్య మాట్లాడుతూ ఈ నెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగు

టియుసిఐ లోకి, ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటితరంగా కార్మికులను విజ్ఞప్తి చేశారు.



14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐ,లో ఐఎఫ్టియుని విలీనం చేసి, కార్మికుల హక్కుల కోసం, దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్న తరుణంలో,ఈదాడిని, ఎదుర్కొనేందుకు దేశంలో ఒక బలమైనటువంటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, కార్మిక హక్కుల కోసం బలమైనటువంటి ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండగా నిలవాలని మోడీ, ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను కడు బానిసలు చేసే ఈ లేబర్ కోడ్ ను అమలు చేయకుండా దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐ లోకి ఐ ఎఫ్ టి యు విలీనం అని అన్నారు. ఈ విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు మార్త రాములు, ఆడేపు శంకర్, తూళ్ళ శంకర్, ఇనగాల రాజేశ్వర్, కలువల రాయమల్లు, మాటేటి పోషం, పెండ్యాల ఓదెలు,పెంటయ్య, అనిల్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని చౌరస్తాలో బిజెపి సభ్యత్వ సేకరణ



**జ్యోతి నగర్ అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో మెంబర్షిప్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గం శ్రీమతి కందుల సంధ్యారాణి అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు హనుమంత్ గౌడ్ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో దేశంలో ఎలాంటి అల్లర్లు గాని ,బాంబు బ్లాస్టింగ్లు గానీ జరుగకుండ భారతదేశాన్ని ప్రపంచ దేశాలముందు అగ్రగామి దేశంగా నిలబెట్టడం జరిగింది అన్నారు.అలాగే ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందని అన్నారు...రామగుండం నియోజకవర్గం లో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఏ విధంగా అయితే పూజలు చేస్తామో అంతే భక్తితో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని వారు పేర్కొన్నారు..అంతే కాకుండా మహిళలందరూ బతుకమ్మల సంబరాల్లో మునిగితేలుతున్నారని అక్కడ కూడా అంతే భక్తితో నమో నరేంద్ర మోడీ కి



మద్దతుగా సభ్యత్వం చేయాలని వారిని కోరారు..ఈ యొక్క సభ్యత్వం డ్రైవ్ మూడు రోజులు స్థానిక చౌరస్తాలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతుందని పేర్కొన్నారు తప్పకుండా చౌరస్తాకు వచ్చి భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వం జిల్లా ఇన్చార్జి క్యాతం వెంకటరమణ. ఎస్సీ మోర్చా ఇంచార్జి జక్కుల నరహరి జనగామ మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య. గోపగాని నవీన్ గౌడ్. కొమ్ము గట్టయ్య. కోడూరి రమేష్ కొండపర్తి సంజీవ్. అందే రాజకుమార్. మామిడి వీరేశం. బుంగ మహేష్. జక్కుల ప్రవీణ్. మచ్చ విశ్వాస్. మాదాసి సుధాకర్. దివిటి శ్రీనివాస్ విశ్వనాథ్ కుంభాల రాజు. జక్కుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పీకే రామయ్య కాలనీలో పూరి జగన్నాథ ఉత్సవాలు





**జ్యోతి నగర్ అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జై జగన్నాథ్ యూత్ ఆధ్వర్యంలో పీకే రామయ్య కాలనీలో ఒరిస్సా ప్రజల జగన్నాథ ఉత్సవాలు 2వ డివిజన్ లో సోమవారం అట్టహాసంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రామగుండం బీజేపీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ దేశంలో ప్రతి ప్రాంతానికీ ప్రత్యేకమైన కళలు, ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఆది శంకరాచార్యులు నిలిపిన నాలుగు పీఠాలలో ఒరిస్సా పూరి జగన్నాథుని ఆలయం, సంస్కృతి అనేవి దేశంలో ఆధ్యాత్మిక లోకానికి ఒక ప్రత్యేకమైన స్థలం. అటువంటి ఆధ్యాత్మిక స్థలం ఒరిస్సా నుండి దశాబ్దాల కాలం నుండి ఎన్టీపీసీ ప్రాంతానికీ వలస వచ్చి నివసిస్తున్న ఒరిస్సా వాళ్ళు ప్రతి యేడు ఇక్కడ స్థానికంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈసారి భారీ ఎత్తున ప్రజలు ఒక్క చోటున చేర్చి భక్తులను భాగస్వామ్యులను చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జగన్నాథ్ యూత్ కమిటీ విజయం సాధిస్తూనే ఉంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, జగన్నాథ్ రథ యాత్రలు, జగన్నాథ్ ఆలయ నిర్మాణం ఇలా ప్రతి కార్యక్రమాన్ని సామూహికంగా జరుపుకోవడం మన 2 వ డివిజన్ కి ఒక ప్రత్యేకతను నిలుపుతుంది. పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు దుర్గాదేవి ఆశీర్వాదాలతో, ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఆనందాన్ని, సామరస్యాన్ని, మరియు భక్తి స్ఫూర్తిని అందిస్తూ, భవిష్యత్ లో ఇలానే సంఘటితంగా ఉండి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసిన జగన్నాథ్ ఉత్సవ కమిటీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జగన్నాథ్ యూత్ గౌరవాధ్యక్షులు తోట కుమారస్వామి గారు జగన్నాథ్ యూత్ అధ్యక్షులు అమృత్ నాగ్ గారు ప్రధాన కార్యదర్శి పూర్ణ కుమార్ గారు యూత్ గౌరవ సలహాదారులు లింగరాజు, హన్మంత్,ఉపాధ్యక్షులు నవీన్ నీయల్, ప్రకాష్ దుర్గ, గోపబందు, జీవంత్, శంకర్ భవాని, చింత మంగరాజ్,టిక్ దీప్, ఈశ్వర్, పంకజ్, అజిత్, సుభద్ర మహిళా సంఘము.మమత గారు నందిని, మమత దుర్గ గారు మహిళ నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ ఉద్యమానికి మాదిగశక్తి మద్దతు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్**

మాదిగ జాతి ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చేపట్టనున్న ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం నిండు అసెంబ్లీలో మాట్లాడిన మాటలకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియామకాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీమ్ కోర్టు సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని అవసరమైతే గ్రూప్ ఉద్యోగాలలో వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి ఆర్డినెన్సు తీసుకొని వస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు మాల ఎంపిలు ఎమ్మెల్యేల ఒత్తిడి లొంగి వర్గీకరణ అంశాన్ని ప్రక్కకు పెట్టి ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి పూనుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ నియామకాలలో ఎస్సీ మాదిగ ఉప కులాలు నష్టపోకుండా వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని మాదిగ శక్తి తరపున డిమాండ్ చేశారు

## నూలు పోగు డిపో ఏర్పాటుపై చేనేత కార్మికుల హర్షం....!

**ఎదురుగట్ల పద్మశాలి సంఘం భవనం ఆవరణలో సి.ఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ – 06 (అక్షరం న్యూస్):**

వేములవాడ కేంద్రంగా యారన్(నూలు) డిపోను ఏర్పాటు చేయడంతో పాటు రూ.50 కోట్ల నిధులను కేటాయించడం పట్ల వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తు. సోమవారం ఎదురుగట్ల పద్మశాలి సంఘం భవనం ఆవరణలో సి.ఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా

వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ లు మాట్లాడుతు.. యారన్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరిందని, ఇక వారి కష్టాలు తీరనున్నాయని అన్నారు. వేములవాడ కేంద్రంగా యారన్ డిపోను ఏర్పాటు చేయడం వలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలలోని సుమారు 30 వేల మరమగ్గాల కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోడం గోవర్ధన్ ఉపాధ్యక్షులు కోడం కనకయ్య కార్యదర్శి కోడం గంగాధర్, కోశాధికారి కోడం శ్రీనివాస్, సభ్యులు కోడం నరసయ్య కోడం శ్రీనివాస్, బత్తుల నాగరాజు, కోడం శ్రీనివాసు, కనకుంట్ల అంజయ్య, కనకుంట్ల కరుణాకర్, కోడం శ్రీనివాస్, కోడం నరసయ్య, దొంతుల శ్రీనివాస్, మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పద్మశాలి కుల బంధువులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -07(అక్షరం న్యూస్ )
సమాజంలోని అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వుండాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు.సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో పార్టీ కార్యాలయం లో వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల ను పార్టీ శ్రేణులతో కలిసి అందచేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్
ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు.సమాజంలోని అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వుండాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు
ప్రజారోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ఆపదలో వున్నవారికి ఆపన్నహస్తంగా అనారోగ్యానికి గురయి ఆర్థికస్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సియం సహాయనిధి సిఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కలిగిస్తుందన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు
ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు గజ్జెల రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి,సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, ఉచ్చిడి బాల్రెడ్డి, తలారి నర్సయ్య,యువత అధ్యక్షులు



రంజాన్ నరేష్,ఎన్ ఎస్ యు ఐ మిరుదొడ్డి భాను,కొప్పు రమేష్ ,గోవర్ధన్ నాయక్, గ్రామాల అధ్యక్షులు గాంత రాజు, మోర్రయిపల్లే కూమార్, మద్దికుంట కొండయ్య, గన్నె భాను, తూపాకుల శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్, వెలుముల రామచంద్ర రెడ్డి, డైరెక్టర్లు బద్దిపడిగ ప్రతాపరెడ్డి, నల్ల బుచ్చయ్య, పోతారం నవీన్ గౌడ్, కొట్టూరి నవీన్, పోతారం వంశీ గౌడ్, తలారి నరసయ్య, మచ్చ కొండయ్య, నల్ల బాలేల్లు, తదితరులు పాల్గొన్నారు...

# ఎన్టిపిసి లో టాటా వాటర్ గోదాం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మనాలి ఠాకూర్





సోమనపల్లి గ్రామానికి చెందిన అంతర్గాం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనగందుల శ్రీకాంత్ నూతన టాటా వాటర్ గోదాం ని ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీ లో శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలియజేసి కొబ్బరికాయ కొట్టి బోనీ చేసి ఆశీర్వదించారు. అనంతరం ఎనగందుల శ్రీకాంత్ మనాలి టాకుర్ ని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి గౌడ్ రమేష్ పద్మ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు ... మాదినేని రమేష్

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం కలకోడిమ సిపిఎం శాఖా మహాసభ కొమ్మినేని కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభోత్సవ సూచికంగా పార్టీ సీనియర్ నాయకులు అల్లు యాదామని జండా ఆవిష్కరించి ప్రారంభించారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు
మాదినేని రమేష్ మాట్లాడుతూ దారిద్రియ
రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్ కార్డు దారులు)
ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను అందించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల్లో అనేక సంక్షేమ పథకాల ఆశ చూపి ఓట్ల పొంది గెలిచిన తర్వాత పెట్టుబడిదారీ పాలకవర్గాలు వాళ్ళను వదిలేస్తున్నాయని అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో రాజకీయ పార్టీలు
బడా పెట్టుబడిదారులకు పనిచేస్తున్నాయి..
కేంద్ర ప్రభుత్వం కొద్దిమంది బడా పెట్టుబడిదారులకు 16 లక్షల కోట్ల రుణాలు
రద్దు చేసిందని అన్నారు. ఈ సొమ్ముతో ఈ దేశంలో ఉన్న అత్యంత నిరుపేదలైన ప్రజలందరికీ కావలసిన ప్రధానమైన విద్యా వైద్యం ఇళ్లు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులను తక్కువ ధరలకు. వ్యవసాయానికి కావాల్సిన అనేక రాయితీలను పంటలకు గిట్టుబాటు ధర (స్వామినాథన్ కమిటీ సిఫార్సులను) అమలు చేయవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు
గత 13 సంవత్సరాలుగా రేషన్ కార్డులను మంజూరు చేయలేదని ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి అయినా ఇంతవరకు మంజూరు చేయకపోవడం సంక్షేమ పథకాలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు.
ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని ప్రభుత్వం ఏర్పడి 300 రోజులు దాటిన ఇంతవరకు అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంపుదల రెండు పథకాలే అమలు అయ్యాయని అయినా బస్సులు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రేషన్ కార్డు లేని ఫలితంగా చాలామంది పేదలు గృహ జ్యోతి పథకానికి దూరమయ్యారని అన్నారు.
వృద్ధులకు వికలాంగులకు విడిఓలకు పెన్షన్ గృహలక్ష్మి పథకం కింద 2500 ఊసే లేదని గ్యాస్ సబ్సిడీ ఇంతవరకు రాలేదని పేదవాడి సొంతింటి కల నెరవేరే పరిస్థితి లేదని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 కౌలు రైతులకు 15000 అమలు కాలేదని రుణమాఫీ అసంపూర్తిగా మిగిలిపోయిందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంత్రులకు పొంతన లేకుండా పాలన సాగుతుందని అన్నారు. సంక్షేమ పథకాలపై పూటకో మాట మాట్లాడుతున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా బిజెపి



పాలిత ప్రాంతాలకు అత్యధిక నిధులు ఇస్తుందని అన్నారు. అంబానీ ఆదాని మీద ఉన్న ప్రేమ పేద ప్రజలపై లేదని కేవలం పేద ప్రజలను ఓట్ల సరుకులుగా వాడుకుంటున్నారని యువత మహిళలు మేధావులు పెట్టుబడిదారీ బూర్జువా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలని కార్మిక వర్గ పార్టీల ను బలపర్చాలని అన్నారు. కేరళలో కమ్యూనిస్టు సిపిఎం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజా రంజకమైనవి అని ప్రజల సంక్షేమం ఆరోగ్యం విద్యా వైద్యం వ్యవసాయంపై అక్కడి ప్రభుత్వం చేస్తున్న విధానాలు దేశంలోనే ప్రథమ స్థానంలో కేరళను నిలిపిందని అన్నారు. కార్మిక వర్గ పక్షపాతి కమ్యూనిస్టు పార్టీ సిపిఎం పార్టీ విధానాలకు మద్దతిచ్చి ఐక్య ఉద్యమాలు చేయటం ద్వారా కార్మిక వర్గ రాజ్యస్థాపనే ఏకైక లక్ష్యంగా పని చేయడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి ఆయన ఆశయాలను సాధించటమే మనందరి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు సేలం సత్యనారాయణ రెడ్డి ఆదూరి జీవరత్నం కొమ్మినేని ఆదినారాయణ అల్లు యాదామని కంచ పోగు ముత్తయ్య ఆదూరి యాకోబు ఆదూరి వీరయ్య ఆదూరి పెద్ద వెంకటి మీసాల కృష్ణ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి 4 వ డివి జన్ కృష్ణానగర్ ఏరియాలో తుమ్మ పొదలు తొలగింపు






**జ్యోతి నగర్ అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాలుగవ డివిజన్ ఎన్టిపిసి కృష్ణ నగర్ ఏరియాలో ఇళ్ల మధ్య రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుప్పలు పొదలను సోమవారం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో తొలగించారు. నాలుగో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడిగె భరత్ గౌడ్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దసరా పండుగ సందర్భంగా ఈ ప్రాంతంలో ఉన్న పొదలు చెట్లు తొలగించి రోడ్లు శుభ్రం చేశారు. దీంతో స్థానికులు హ ర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దుర్గాదేవి కమిటీకి రూ 5116 ల విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్







**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 07 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో నెలకొలిపిన దుర్గాదేవి కమిటీకి సోమవారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు విరాళం అందించారు. రూ5116/- విరాళం ను కమిటీ సభ్యులకు ఆమె అందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆమె పాల్గొన్నారు. ఓసీపీ-1 లోని దుర్గ దేవి ఆలయంలో పూజలలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు.పూజారులు సౌమిత్రి కృష్ణమాచార్యులు,మునిగోటి.రాజేష్ లు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఉడుత శంకర్, స్థానిక నాయకులు కొప్పుల రవీందర్ రావు, సందేవేన కుమార్, ధర్మల.
సాయి,జక్కుల చందన్,జక్కుల మహేష్,దాసరి సుమన్,కొండు వేణు,సింగరవేని రవి, ముదుసు వంశీ,మని ఆర్టిస్ట్, చెల్కల ఆదిత్య, ధర్మల అరవింద్,ఉడుత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే జా జాల పరామర్శ





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 7/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో ని నాగిరెడ్డిపేట మండలంజలాల్ పూర్ గ్రా మానికి చెందిన పలు కుటుంబాలను సోమ వారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాలసు రేందర్ పరామర్శించారు జలాల్ పూర్ గ్రా మమాజీసర్పంచ్ కృష్ణ మాతృమూర్తి గత కొన్ని రోజులుగాఅనారోగ్యంతోబాధపడు తున్న విషయాన్ని కార్యకర్తలద్వారాతెలు సుకుని అతని ఇంటికి వెళ్లి కృష్ణ మాతృ మూర్తిని పరామర్శించి ఆరోగ్యపరిస్థితుల ను అడిగితెలుసుకున్నారు అనంతరం అదే గ్రామానికి చెందినమాజీఎంపీటీసీ భర్త బీఆ ర్ఎస్ పార్టీసీనియర్ నాయకుడులక్ష్మయ్య గతకొన్ని రోజులనుండి కిడ్నీ వ్యాధితో బా ధపడుతూ ఆసుపత్రిలోచేరిశస్త్ర చికిత్స పూ ర్తిచేసుకునిస్వగ్రామానికిచేరుకున్నవిషయా న్ని తెలుసుకుని అతని ఇంటికివెళ్లి పరామ ర్శించి ఆరోగ్య పరిస్థితులనుఅడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీ ఆర్ఎస్ పార్టీకార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని ఎవరు అ ధైర్య పడవద్దని నియోజకవర్గ ప్రజలకు కం టికిరెప్పలా కాపాడుకుంటాననిఅన్నారుఆ యన వెంటనియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకు లు ఉన్నారు

## ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -07(అక్షరం న్యూస్ )
ప్రమాదవశాత్తు కింద ఒడ్డు మీద నుండి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుందిపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామానికి చెందిన తడెపు ఉప్పలయ్య (60) వ్యవసాయం చేస్తున్నాడు తన వ్యవసాయ బావి వద్ద కరెంట్ మోటార్ అఫ్ చేయడానికి వెళ్లిన క్రమంలో పొలం గట్టు నుండి నడుస్తూ కాలు జారి పడి ప్రమాదవశాత్తు మృతి చెందడని తెలిపారు.మృతుని కుమారుడు తాడేపు శేఖర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు


# సాయి సుదీక్షకు 33 వ నెల చెక్ ను అందజేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



**జ్యోతి నగర్ అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దల సాయి సుదీక్ష హైదరాబాద్ లో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థినికి ప్రతినెల 2000 రూపాయలు ప్యాకెట్ మనీ ఇస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా సోమవారం సాయి సుదీక్ష తండ్రి గద్దల అనిల్ కుమార్ కు 2000 రూపాయల చెక్ ను అందజేసినట్లు మడిపెల్లి మల్లేష్ తెలిపారు అనంతరం మల్లేష్ మాట్లాడుతూ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో సాయి సుదీక్ష కు గత 33 నెలలుగా 2000 రూపాయలు ప్యాకెట్ మని ఇవ్వడం జరుగుతుందని మరియు సభ్యులందరి సహకారంతో రామగుండం నియోజకవర్గంలో పేదవారు చనిపోతే వారి అంతిమ యాత్ర నిర్వహించడానికి డబ్బులు లేక కుటుంబ సబ్యులు ఇబ్బంది పడుతు నాకు ఫోన్ చేస్తే మరణించిన వారి ఇంటి దగ్గర కు పాడే సామానులు అందజేయడం జరుగుతుందని మల్లేష్ తెలిపారు ఇప్పటి వరకు వందలాది నిరుపేదలకు ఆఖరి మజిలీ పేరుతో పాడే సామానులు పంపియ్యడం జరిగిందని ఈ సందర్భంగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ప్రత్యేకంగా ఎంబీబీస్ చదువుతున్న విద్యార్థిని సాయి సుదీక్ష కు ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి నెల సహాయం అందిస్తున్న దాతలకు మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సబ్యులకు సాయి సుదీక్ష తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు

# మంత్రి కొండ సురేఖకు పట్టు చీర బహుకరించిన పద్మశాలి సంఘం నాయకులు

జనగామజిల్లా /రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబరు 07: పద్మశాలీ ఆడబిడ్డ మంత్రి కొండ సురేఖను హన్మకొండలోని ఆమె స్వగృహంలో పద్మశాలీ సంఘం జిల్లా నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆమెకు పట్టు చీరను బహుకరిచారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా నాయకులు రాపోలు రామ్మూర్తి, రచ్చ కృష్ణమూర్తి, రాపోలు నవీన్, తదితరులు పాల్గొన్నారు



# సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెక్కులు పంపిణీ చేసిన...డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు ప్రజా భవన్ వేదికగా బోనస్ చెక్కుల పంపిణీ కార్య క్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కార్మికులు బోనస్ చెక్కులు అందుకున్నారు.

ఈ ఏడాది సింగరేణికి రూ.2412 కోట్ల లాభం రాగా.. అందులో 33 శాతం అంటే రూ.796 కోట్ల ను కార్మికులకు ప్రభుత్వం బోనస్‌గా ప్రకటించిన సంగతి తెలిసందే.దాదాపు 42 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1.90 లక్షల చొప్పున బోనస్‌గా అందుకుంటు న్నారు. సింగరేణిలో పనే చేసే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఈ ఏడాది రూ. 5 వేల బోనస్ ప్రకటించారు. చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి.. సంస్థలో ఔట్ సోర్సింగ్, రెగ్యులర్ ఎంప్లాయిస్ మధ్య ఖర్చు విషయంలో వ్యత్యాసం చాలా ఉందని అన్నారు.తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రమదోపిడీని సహించదని అన్నారు. అందుకే ఈ వ్యత్యాసాన్ని తగ్గించడంపై తమ ప్రభు త్వం దృష్టి సారిస్తుందని అన్నారు. సింగరేణిలో మినిమం వేజెస్ పెంచడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.అవసరమైతే ప్రత్యేకంగా ఓ కమిటీ వేసి కాంట్రాక్ట్, రెగ్యులర్ ఎంప్లాయిస్ మధ్య ఉండే వేతనాల వ్యత్యాసాన్ని తగ్గించడానికి తమవంతుగా ప్రయత్ని స్తామని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు. సింగరేణి గనుల్లో పని చేసే కార్మికులు వైద్యం కోసం బయటకు వెళ్లే అవసరం లేకుండా చూస్తామన్నారు.సింగరేణి భూమిని కేటాయిస్తే.. అక్కడ యంగ్ ఇండియా ఇంగిగ్రేటెడ్ స్కూల్స్‌ని పైలెట్ ప్రాజెక్ట్‌గా కింద నిర్మిస్తామని అన్నారు. పెన్షన్ విషయంలోనూ అధ్యయనం చేస్తామని.. ప్రస్తుతం రూ.8 లక్షలుగా ఉన్న




పెన్షన్‌ను రూ.10 లక్షల వరకు పెంచేందుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామని కార్మికులకు భరోసా ఇచ్చారు..

# షిర్డీ సాయిబాబా మందిరంలో మహాచండీ హెూమం ..





**ఖమ్మం/వైరా అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**

శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా ఐదో రోజున మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ మహా చండీ దేవి అలంకారంలో సోమవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. అవతారం రోజున నంబూరిరామరావు శ్రీదేవి దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఉత్సవాలలో భాగంగా ఐదో రోజున చండీ హెూమం నిర్వహించారు. బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ రంగుబట్ల రాజశేఖర్ శర్మ ఇంగువ రాజశేఖర్ శర్మ తేరాల శివశర్మ ఆధ్వర్యంలో చండీ హెూమం నిర్వహించారు. దేవతల కార్యసిద్ధి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం మహాలక్ష్మి మహంకాళి మహా సరస్వతి శక్తి స్వరూపిణిగా శ్రీ మహా చండీ అమ్మవారు ఉద్భవించారని ఆమెలో అందరు దేవతలు కొలువై ఉన్నారని అందుకే శ్రీ మహా చండీ దేవుని ప్రార్థిస్తే సకల దేవతలను ప్రార్ధించినట్టేనని వివరించారు 13 అధ్యాయాలతో రంగుబట్ల రాజశేఖర్ శర్మ చండీ హెూమం విశిష్టతను తెలిపారు. శ్రీ మహా చండీ అనుగ్రహం వల్ల విద్య కీర్తి సంపదలు లభిస్తాయని శత్రువులు మిత్రులుగా మారతారని ఏ కోరికలతో భక్తుల అమ్మవారిని ప్రార్థిస్తారో ఆ కోరికలను సిద్ధిస్తాయని భక్తులు కు వివరించారు చండీ హెూమంలోమిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మ రంగా సింహాద్రి ఝాన్సీ రంగా సత్య నారాయణ వాసవి మాదినేని దుర్గా ప్రసాద్ దంపతులు 15 మంది జంటలు భక్తులు మహిళలు హెూమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. హెూమం నిర్వహించిన రంగుబట్ల రాజశేఖర్ శర్మను మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోస్ నల్లమోతు వెంకటేశ్వరరావు తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె చిన్న సుబ్బారావు 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాదినేని ప్రసాద్ చిట్యాల పుల్లయ్య తదితరులు ఘనంగా సన్మానించారు.



# పాలిస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలి..

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు.

ఖమ్మం/ వైరా అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

ఒక సంవత్సరం కాలం నుండి అరబ్ దేశాలపై
ఇజ్రాయిల్ దాడులను జరుగుతున్నాయని, ఇజ్రాయెల్ దాడుల్లో వేల మంది అమాయక ప్రజలు చనిపోతామన్నారని, అమెరికా జోక్యం, అండదండలు, ఆధిపత్యంతో జరుగుతున్న ఇజ్రాయెల్ దాడులను వెంటనే ఆపేయాలని
సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పార్టీ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో పాలస్తినపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ యుద్ధం వద్దు, ప్రపంచ శాంతి కావాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ దళాలు బాంబులతో మసీదుపై దాడి చేశాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారని, ఈ దాడిపై ఇజ్రాయిల్ సైన్యం ఓ ప్రకటన విడుదల చేసిందని, డైరీ ఆల్ బలాహె ప్రాంతాల్లో ఉగ్రవాదులు కమాండో అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహిస్తున్నారని వారి లక్ష్యంగా దాడి జరిగినట్టు ఆ ప్రకటనలో పేర్కొందని అన్నారు. పాలస్తీనపై ఇజ్రాయెల్ నరమేధం ఏడాది మార్కుకు చేరుకుందని, ఇజ్రాయిల్ దాడులు 2023, అక్టోబర్ 7 నుండి జరుగుతున్నాయని, ఈ దాడులను వెంటనే ఆపేయాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రపంచ శాంతి కావాలని ప్రజలు కోరుకుంటుంటు ఉంటే ఆర్థిక వ్యాపారాల కోసం దాడులు నిర్వహించటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర



సుధాకర్, పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, బెజవాడ వీరభద్రం, మందడపు రామారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, ఎస్.కే జమాల్, మల్లెంపాటి ప్రసాదరావు, ఎస్.కె నాగుల్ పాషా, ఆమరనేని కృష్ణ, దేవుళ్ళ కృష్ణ, నూకల వెంకటేశ్వర్లు, యనమద్ది రామకృష్ణ, దేవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### దుర్గాదేవి మండపాలను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ : పద్మ శ్రీకాంత్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 7/అక్షరంన్యూస్:పట్టణ కేంద్రంలోని దుర్గామా త మండపాలను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారునవరాత్రి ఉత్సవా లలో భాగంగా దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేకంగా పూజలునిర్వహించి పట్టణప్రజ లపై అమ్మవారి దీవెనలు ఉండాలని దుర్గా మాతను వేడుకొన్నారు ఈకార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ కౌన్సిలర్ నీలకంఠం కాంగ్రెస్ నాయకులు విద్యాసాగ ర్ తిరుపతి నునుగొండ శ్రీనివాస్ సుభాష్ అప్ప తదితరులు పాల్గొన్నారు



# యరమలకు నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి, విజయ్ బాబు, మట్టా దయానంద్..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)

తల్లాడ : మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల వెంకటేశ్వర రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, నీటిపారుదల శాఖ చైర్మన్ కాంగ్రెస్ మువ్వా విజయ్ బాబు, పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, తల్లాడ ఎస్సై కొండలరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రాయల రాము, కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, రావూరి ప్రసాద్, దుండేటి కేశవరెడ్డి, గంటల వెంకటా చారి, జక్కంపూడి కిషోర్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని రామ అప్పారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, గొడుగునూరి లక్ష్మారెడ్డి, మూకర ప్రసాద్, బండి బాలసౌరి, షేక్ యాకుబ్ పాషా, రావుల గోపి గౌడ్ తదితరులు ఉన్నారు.



### జై భారత్ హనుమాన్ అకాడ ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



**జ్యోతి నగర్ అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక జై భారత్ హనుమాన్ అకాడ ను ఆదివారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కర్ర స్వామి కత్తి స్వామి చేసి ఆకట్టుకున్నా రు. ,వస్తాద్ లు మచ్చ శంకర్,యం డి జాఫర్ ఆధ్వర్యంలో గత 37 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా జై భారత్ హనుమాన్ అకాడ కు ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ వారితో పాటు 29వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి,కాల్వ లింగ స్వామి, హాజరై అకాడ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అకాడ కెప్టెన్లు సమ్మయ్య,శ్రీనివాస్, విశ్వాస్,దామోదర్, శ్రీనివాస్,రాజలింగు,రమేష్,నవీన్,క్రాంతి,బర్ల మల్లయ్య,గౌరేశ్,సందీప్ 50 మంది శిక్షార్థులు,పాతిపల్లి ఎల్లయ్య,యుగేందర్, సింహాచలం,మాలెం మధు, తదితరులు పాల్గొన్నారు.

### మునిసిపల్ చైర్మన్ నుమర్యాదపూర్వకం గా కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 7/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి అంబేద్కర్ యువ జన సంఘం నాయకులునియోజకవర్గ ఇ న్చార్జ్ బిట్లసురేందర్ ఆధ్వర్యంలో సోమవా రం మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన పద్మ శ్రీ కాంత్ ను కలిసి పూలమాలవేసి శా లువాతో సత్కరించి శుభాకాంక్షలుతెలిపా రు అనంతరం ఎస్సీ ఫంక్షన్ హాల్ విషయా న్ని ప్రస్తావించగా ఆయన సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షుడు అట్కరి బబ్లుఎల్లారెడ్డి డివిజన్ అ ధ్యక్షుడు మర్లు సాయిబాబు డివిజన్ ఉపా ధ్యక్షుడు డాక్టర్ దత్తు మర్లసాయిలు మండ ల అధ్యక్షుడు మేతరి అమృతరావు వర్కిం గ్ ప్రెసిడెంట్ కొంగటి సంజీవులుమండల ఉ పాధ్యక్షుడుపద్మారావుకార్యదర్శులుకుసల కంటిసాయిలుకర్రోల్లమొగులయ్య ఎర్రోళ్ల ఎ ర్రబాబు జగకృష్ణ తదితరులు పాల్గొన్నారు

### హైమాస్ లైట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 7/అక్షరంన్యూస్:ఎమ్మెల్యే మదన్ మోహన్ సూచనమేరకుఎల్లారెడ్డి పట్టణంలోని హై మాస్ లైట్లనుమున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ సోమవారం పరిశీలించారు పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా గాంధీచౌక్ పెద్ద మ సీద్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలోఉన్నహైమా స్ లైట్లలోరానివాటినిమరమ్మతులుచేయిం చడం జరుగుతుందని అన్నారు ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ గాదె తిరుపతి తదితరులు ఉన్నారు

### వేద మంత్రోచ్ఛరణలతో చండీ మహాయాగం

మండపల వద్ద అన్న ప్రసాద కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -07(అక్షరం న్యూస్ )**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ముస్తాబాద్ మండలం కేంద్రం తో పాటు అవునూర్, బంధన్ కల్ పోతుగల్ ,చీకోడ్, నామపూర్, తెర్లుమద్ది గ్రామాలలో సోమవారం ఐదో రోజు శ్రీ మహా చండి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారుభక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా అమ్మవారి సన్నిధానంలో దేవి నిత్య పూజ, కుంకుమార్చన, మహా చండీయాగం, విశేష పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మహా చండీ యాగ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జంటలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాత కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు, మాలధారణ స్వాములు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

-మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణి
-వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య
-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ గడ్, అక్టోబర్07, అక్షరంన్యూస్ :మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘనపూర్, జఫర్గడ్ రిజర్వాయర్ లలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో ఉపాధి అవకాశాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తాను నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దేవాదుల ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారానే నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రెండు పంటలకు నీరు అందడంతో పాటు ముదిరాజ్ లకు, బెస్త వారికీ జీవనోపాధి లభిస్తుందని అన్నారు. ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే రాజవరం, ఘనపూర్, అశ్వరావుపల్లి, ధర్మసాగర్, నవాబ్ పేట, నష్కల్, జఫర్గడ్ రిజర్వాయర్ లు ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులకు మత్స్య సొసైటీల ద్వారా ఉచిత చేప పిల్లలు అందించడమే కాదు 5లక్షల ప్రమాద భీమాను సైతం ప్రభుత్వం పూర్తి ఉచితంగా కల్పిస్తుందని వివరించారు. గతంలో చేపలు తిందామంటే దొరికేవి కావని కానీ ఇప్పుడు ఏ ఊరికి వెళ్లినా చేపలు లభిస్తున్నాయని అన్నారు. మత్స్య శాఖ అధికారులు వీలైనంత తొందరగా జులై, ఆగస్టు మాసలలోనే చేప పిల్లల పంపిణీ చేయాలని అలాగే నాణ్యమైన చేప పిల్లలను అందించాలని సూచించారు. ఘనపూర్ లో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చెపట్టబోతున్నట్లు త్వరలోనే డిజైన్ తయారు చేసి పనులు ప్రారంభించానున్నట్లు తెలిపారు. అలాగే మహిళా మత్స్య కార్మికులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు హామీ ఇచ్చారు.అలాగే జఫర్గడ్ రిజర్వాయర్ ను త్వరలోనే ఆన్ లైన్ రిజర్వాయర్ గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఆన్ లైన్ రిజర్వాయర్ అయితే 365 రోజులు నీటితో నిండుగా ఉంటుందని తెలిపారు. జఫర్గడ్ నుండి సూరారం వరకు డబుల్ రోడ్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. జఫర్గడ్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయిని తెలిపారు. అందులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఒకటని అన్నారు.స్టేషన్ ఘనపూర్ కీ మంజూరు అయిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను జఫర్గడ్ లోనే ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు.మీ అందరి సహకారంతో జఫర్గడ్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ముదిరాజ్ లకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో పెద్ద పీట వేస్తానని అలాగే ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మత్స్య కార్మికులు ఆర్థిక పరిపుష్టి సాధించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టిందని అన్నారు.గత 10ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. గత పాలకులు తినడం,తాగడమే పనిగా పెట్టుకున్నారని ఏద్దేవా చేశారు.ఇప్పుడు ఎదో పొడిచేస్తామని పగటి కలలు కంటున్నారని అన్నారు.సిగ్గు లేకుండా ఉప ఎన్నికలు వస్తాయని పడుకొని ఊహల్లో ఉంటున్నారని విమర్శించారు.సంక్రాంతికీ వచ్చే బసవన్నల్లాగ డ్యాన్స్ లు వేస్తున్నారని అన్నారు. మత్స్య కారులకు అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.మత్స్యకారుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, మత్స్య శాఖ అధికారులు, మత్స్య సొసైటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి..

**తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి ..**
**విలేకరుల సమావేశంలో బాధితులు గుగులోతు సోమ్లా, హరినాథ్ బాబు ఆవేదన..**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

మా భూమి మాకు ఇప్పించి తమకు న్యాయం చేయాలని గుగులోతు సోమ్లా, గుగులోత్ హరినాథ్ బాబు, అధికారులను వేడుకున్నారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లోసోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం గోరీలపాడు తండా పెరిక సింగారం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 86 లో 9 కుంటల భూమి ఉందని , ఈ భూమి 1984 సంవత్సరం నుండి తమ ఆధీనంలోనే ఉందని దీన్ని సాగు చేసుకుంటున్నామని తెలిపారు . తహసిల్దార్ కార్యాలయంలో సాదా బైనామాతో బానోతు హాము కుమారుడు బానోతు వెంకన్న తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన చైన్ మెన్ గా పనిచేస్తున్నాడని ఇట్టి భూమిని ఆక్రమించుకొని తన తండ్రి పేరుతో పట్టా చేయించాడని ఆరోపించారు . గ్రామ పెద్దలు ఇరువురిని గ్రామ పెద్దలు పిలిపించి విచారించగా సదరు భూమి గుగులోతు సోమ్లాదిగా తేలిందన్నారు. పెద్ద మనుషుల సమక్షంలోని ఒప్పందం చేసుకున్నారని 2023 ఏప్రిల్ 9న పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. బానోతు హాము అతని కుమారుడు బానోతు వెంకన్న తమ కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నాడని, తమకు న్యాయం చేయాలని కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన చైన్ మెన్ గా పనిచేస్తున్న బానోతు వెంకన్న తన పలుకుబడిని ఉపయోగించి తన తండ్రి పేరుతో పట్టా చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు . కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకున్నాడని, గత 40 సంవత్సరాలకు సాగులో ఉన్నామని తెలిపారు. తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న బానోతు హాము అతని కుమారుడు వెంకన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ గూగుల్ త్ బాబు నాయక్ , గూగుల్ త్ సాక్క, సునీత తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ కృష్ణయ్య 31వ వర్ధంతి సభ ..



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**

తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో దోడ్డ కృష్ణయ్య 31 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నల్లమౌత మోహన్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు సిపిఎం పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక దొడ్డ కృష్ణయ్యను హత్య చేస్తే పార్టీలో ఎవరూ ముందుకు రారని పార్టీ పెరుగుదల ఆగిపోతుందని ఆనాటి కాంగ్రెస్ గుండాలు కృష్ణయ్యను హత్య చేశారని కృష్ణయ్య తాను నమ్మిన సిద్ధాంతం కోసం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే ప్రజల మనసుల్లో నిలిచిపోయారని ఆయన మరణించి 31 సంవత్సరాలు అయినా మర్చిపోలేని వ్యక్తి కామ్రేడ్ కృష్ణయ్య అని అన్నారు మనమందరం కృష్ణయ్య ఆశయ సాధన కోసం కృషి చేయటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ మూకర భూషయ్య మంచాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే : జాజాల సురేందర్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 7/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిమండల కేంద్రంలో నిర్వహిస్తున్న దేవినవరాత్రి ఉత్సవాలలో ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ పాల్గొన్నారు సోమవారం మండలకేంద్రంలోని 3వవార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంవద్ద సీతారా మ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించు కొనిఅమ్మవారికిప్రత్యేకపూజలునిర్వహిం చారు అనంతరంఅన్నదానకార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ సొసైటీ అధ్య క్షుడు ఎగులనర్సింలు పటేల్ సాయిలుము నిసిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు నాగం రాజయ్య డాక్టర్ మారుతి దుర్గారెడ్డిఅట్కరి బబ్లూ నాగం సురేందర్ బర్కత్ ఖాన్ దేవ దాస్ తదితరులు పాల్గొన్నారు



## ఏన్కూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రఫీ..

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**



ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు ఏన్కూరు మండల నూతన ఎస్సైగా సోమవారం రఫీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ ఎస్సైగా ఉన్న బాదావత్ రవి ఖమ్మం వెళ్లగా ఖమ్మం టూ టౌన్ లో పనిచేసినటువంటి రఫీ ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా వచ్చిన ఎస్ఐ రఫీకి పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూస్తామన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన ధారావత్ వెన్నెల...

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**



ఏన్కూర్ మండల పరిధిలోని కోనయపాలెం గ్రామానికి చెందిన ధరావత్ వెన్నెల ఎంబిబిఎస్ లో ఫ్రీ సీట్ సాధించింది. తన తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధారావత్ నరసింహారావు తన చిన్నతనంలోనే చనిపోవడంతో తల్లి జ్యోతి కుమార్తెను తల్లి ప్రోత్సాహంతో ఎంతో కష్టపడి చదివి మహబూబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది.చిన్ననాటి నుండి చదువులో ఎంతో చురుగ్గా రాణించేది,ఆ కష్టానికి ఫలితంగా ఈరోజు ఎంబీబీఎస్ సీటును వెన్నెల సాధించింది.ఆమెకు ఎంబీబీఎస్ సీటు రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## ఎంఆర్సి మెసెంజర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రుద్రగిరి..

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**



మెసెంజర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చింతనబోయిన రుద్రగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ ఉప్పల్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుకూరు మండలంలో ఎంఆర్సి లో మెసెంజర్ గా గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఎంతో చురుగ్గా యూనియన్ తరపున పనిచేస్తుండటంపై చింతనబోయిన రుద్రగిరిని రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ ,కోశాధికారి ఉపేందర్ , ఖమ్మం జిల్లా మెసెంజర్స్ ముఖ్య సలహాదారు సురేష్ (డీఈఓ ఆఫీస్) జంగయ్య రుద్రగిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాగన్న పురస్కార అవార్డు పోస్టర్ ఆవిష్కారం...

**ఆవిష్కరించిన ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ కె శ్రీనివాస్...**
**ఖమ్మం నగరపాలక మున్సిపల్ మేయర్ నీరజ.**





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**

సుద్దాల హనుమంతు - జానకమ్మల జాతీయ పురస్కారానికి అరుణోదయ నాగన్న ఎంపికయ్యారు. ఈ నెల 19వ తేదీన హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య కళా నిలయంలో అవార్డును అందజేయనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవో కార్యాలయంలో ఖమ్మం నగరపాలక మున్సిపల్ మేయర్ పూనకొల్లు నీరజ, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావులు ఆదివారం సాయంత్రం నాగన్న పురస్కార అవార్డు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, టీజీవోస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నాగన్న పోస్టర్ ను ఆవిష్కరించిన
ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్..

సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కార అవార్డు అందుకోనున్న అరుణోదయ నాగన్న పోస్టర్ ను ఆదివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్ ఆవిష్కరించారు. కథ సంకలనం పుస్తక ఆవిష్కరణ సభలో శ్రీనివాస్ తో కలిసి ప్రముఖ కవులు శివారెడ్డి, మువ్వా శ్రీనివాసరావు, వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్, జ్యోతి తదితరులు నాగన్న పోస్టర్ను ఆవిష్కరించారు.

## మాజీ ఎంపీ విహెచ్, ఆర్. కృష్ణయ్యలను కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు..





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**

మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యను తల్లాడ మండల నాయకులు కలిశారు. సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్. కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ మోదుగు బాలకృష్ణ ఆధ్వర్యంలో తల్లాడ మండలానికి చెందిన అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ విషయాలను చర్చించారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు నాయకులు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వైరా ఏసీపీ రెహమాన్, బొర్రా రాజశేఖర్..

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన మట్టం దినేష్ కుమార్ సోదరుడు శేష్ కుమార్, శారదా దంపతుల కుమారుడు శివసాన్విత్ ఉపాస్ అన్నప్రాసన్న వేడుక సోమవారం వైరా పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా పోలీస్ అడిషనల్ కమిషనర్ రెహమాన్, మార్కెఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోటు మధు, మిట్టపల్లి నాగి, పనితి సైదులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం..

## ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించబడుతాయని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పి ఆర్ వో కు అందజేయాలన్నారు.

ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు)



తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712659256 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.

# రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్0 7 :కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ కానీ మిగిలిన రైతులకు వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీని పూర్తి చేయాలనీ సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమా వేశానికి సిపిఐ మండల కౌన్సిల్ సభ్యుడు గందె వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.అదేవిదంగా రేషన్ కార్డులు లేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని అయన అన్నారు.జిల్లాలో చెరువు శిఖం భూములు అన్యాక్రాంతం కాకుండా ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి చెరువులను పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవి ధంగా సిపిఐ పార్టీని గ్రామ గ్రామాన విస్తరించె విదంగా కార్యాచరణ సిద్ధం చేయాల న్నారు.రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పట్ల సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కూర్చపల్లి గ్రామానికి చెందిన సాధం అశోక్ సిహెచ్ రాజారెడ్డి సమక్షంలో సిపిఐ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమం సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి, మడికంటి సోమయ్య,తుడి రేణుబాబు,




జెనిగల ఆంజనేయులు, ముప్పిడి ఎల్లయ్య,చాడ ఎల్లయ్య,గౌరిగ సోమయ్య,పండుగ మల్లేశం,బాల్నే ఉదయ్,శాగ రేణుక, సురుగు రమేష్,కూరాకుల రాంనర్సయ్య,వెంకన్న,యాదయ్య,పసుల దానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి నెలకు 40 సేవా కార్యక్రమాలతో ముందుకు పోతుంది..

## నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ సరాల సత్యనారాయణ



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం : సఖి జాతీయ మహిళా మండలి సేవా కార్యక్రమాలతో ముందుకు పోవాలని వారానికి పది సేవా కార్యక్రమాల చొప్పున నెలకు నాలుగు వారాలకు గాను 40 కుటుంబాలకు సేవ చేయాలని నిర్ణయించడం జరిగినది . దసరా తరువాత సేవా కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఫౌండర్ అండ్ చైర్మన్ సరాల సత్యనారాయణ తెలియజేశారు . ఖమ్మం సెంట్రల్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగినది . అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మాత్రమే అత్యంత ఘనంగా నిర్వహించాలని ప్రతి సఖీ జాతీయ మహిళా మండలి ఆఫీసులో బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని సూచించడం జరిగినది . బుధవారం జరిగే బతకమ్మ సంబరాలను వాయిదా వేయాలని నిర్ణయించడం జరిగినది . ప్రతి రూపాయి సేవా కార్యక్రమాలకే ఖర్చు పెట్టాలని నిర్ణయించడం జరిగినది . ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య , నేషనల్ కోఆర్డినేటర్ దిరిశాల ఉమా , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనికా గౌరీ , నేషనల్ కో- కన్వీనర్ గంగుల శ్రీదేవి , నేషనల్ జాయింట్ సెక్రెటరీ సున్నం దీప్తి , పార్టీ నాగమణి , నేషనల్ కమిటీ మెంబర్స్ కల్వకుంట్ల శాంతి , సుబ్బకోటి బేబీ రాణి , జిల్లా జాయింట్ సెక్రెటరీ రమాదేవి , నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి , అనసూర్య, సరోజిని , నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుగ్గిరాల కోటేశ్వరి , ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే పండుగ.. బతుకమ్మ పండుగ..

## తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి.

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం : తెలంగాణ సాంస్కృతిక వైభవమును చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ పూల పండుగ ఖ్యాతి ఖండాంతరాలు దాటింది.బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని, పండుగలోని పరమార్థాన్ని అమెరికాలో పలు రాష్ట్రాలు.తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ఖ్యాతి ఖండాంతరాలను దాటిందన్నారు. తాజాగా అమెరికాలోని పలు రాష్ట్రాలు బతుకమ్మ పండుగకు అధికారిక గుర్తింపునిచ్చాయి. ఇప్పటికే పలు దేశాల్లో తెలంగాణ ఆడపడుచులు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆడుతున్న విషయం విధితమే.తాజాగా అమెరికా రాష్ట్రమేనా చార్లెట్టే రాలేహ్ నగరంలో తెలుగు అసోసియేషన్ తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.గత కొంత కాలంగా తెలంగాణ బతుకమ్మకు ఖండాంతరాల్లో గుర్తింపు తెచ్చేందుకు పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి కృషి చేస్తున్నారు.



# చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందిస్తాం.. రైతులు ఆందోళన చెందొద్దు..

ఎన్ఎస్పీ డిఈ శ్రీనివాసరావు..





ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

తల్లాడ: చివరి ఆయకట్టు వరకు సాగర్ జలాలు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుతామని ఎన్ఎస్పీ డీఈ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తల్లాడ మండలం బస్వాపురం మేజర్ కాలువ తోపాటు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ కల్వర్టులకు రైతులు అడ్డుపెట్టిన రేకులు, చెక్కలను సిబ్బందితో తొలగించారు. నీళ్లు కిందకు వెళ్లకుండా కల్వర్టులకు చెక్కలు, రేకులు అడ్డుపెట్టడం వలన ఆ ప్రాంతంలో నీటి నిలువ పెరిగి కట్టలు తెగే ప్రమాదం ఉందని రైతులు సహకరించాలని చెప్పారు. కాలువ 8వ కిలోమీటర్ వరకు నీటిపారుదలను పరిశీలించారు. ఇంకా ఎన్ని ఎకరాలకు నీళ్లు అవసరమో రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏ ఈ శ్రీనివాసరెడ్డి సిబ్బంది, రైతులు ఉన్నారు.

# జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతుల జ్ఞాపకార్థం ...



దివ్యాంగుడకు వీల్ చైర్ ను అందజేసిన..జక్కంపూడి కిషోర్

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జక్కంపూడి కిషోర్ బిల్లుపాడు గ్రామానికి చెందిన దివ్యాంగుడు కోపెల్లి సుందరయ్య కు వీల్ చైర్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, సామినేని రామాప్పరావు, జక్కంపూడి రమేష్ , బత్తుల రాందాస్, నాగుల్మీర,లాజర్,
కృష్ణ ,పౌలు, వేలాద్రి ,బుచ్చాలు ఉన్నారు.

# ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తాం: మంత్రి పొంగులేటి



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తాం: మంత్రి పొంగులేటి
రాష్ట్ర ప్రజలు కోరుకున్నట్లు, రైతుల సమస్యలు పరిష్కారమయ్యేట్లు.. సామాన్యుడికి సైతం రెవెన్యూ సేవలు అందుబాటులో ఉండేలా కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని, కొత్త రెవెన్యూ చట్టం రాక ముందే ఈ విషయమై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. గత ప్రభుత్వం లాగా తొందరపాటు చర్యలు తీసుకుని రైతులను సమస్యల కూపంలోకి నెట్టబోమని స్పష్టం చేశారు.

# విజేతగా బయ్యారం పోలీస్ టీం...



భద్రాద్రికొత్తగూడెం,పినపాక,అక్టోబర్ 07(అక్షరం న్యూస్ ):

గోపాలరావుపేట గ్రామంలో జరుగుతున్న దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ లో సోమవారం 24 వ మ్యాచ్లో ఏడూళ్ల బయ్యారం పోలీస్ టీం విజయనగరం పంచాయితీ టీం మధ్య పోటి జరిగింది.ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన బయ్యారం పోలీస్ వారు ఓపెనర్స్ సత్తిపండు 33 పరుగులు, గోవింద్ 24 పరుగులతో మంచి సుభారంభం ఇవ్వడంతో నిర్ణీత 8 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 67 పరుగులు సాధించారు. 68 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన విజయనగరం టీం కు తొలి ఓవర్ లోనే రెండు వికెట్లు కోల్పోవడంతో భారీ దెబ్బ తగిలింది. ఆల్ రౌండర్ ప్రదర్శనతో సత్తిపండు రెచ్చి పోవడంతో 8 ఓవర్లకు ఏడు వికెట్లు కోల్పోయి 25 పరుగులతో విజయనగరం టీం సరి పెట్టుకున్నారు.దింతో బయ్యారం పోలీస్ టీం 42 పరుగుల తేడాతో విజయం సాధించారు. బ్యాటింగ్ లో 33 పరుగులు, బౌలింగ్ లో తొలి రెండు వికెట్స్ తీసిన వారి విజయానికి తోడ్పడిన సత్తి పండు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు.ఈ అవార్డు ను వారి కెప్టెన్ ఎస్సై ఇ. రాజ్ కుమార్ చేతులమీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల లో పాల్గొనడం చాలా ఆనందం గా ఉందని. క్రీడలను వీక్షించడానికి వచ్చిన క్రీడాకారులకు అభిమానులకు మేనేజ్ మెంట్ వారు ఎలాంటి ఇబ్బందు లు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారని వారికి అభినందనలు తెలిపారు.ఆటలో గెలుపు ఓటములు సహజం అని ఎలాంటి గొడవ లు లేకుండా ఆటలలో పాల్గొనాలి అని తెలిపారు.

# బెల్టు షాపులను మూసి వేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి మహేందర్




జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )అక్టోబరు 7:గ్రామాలలో పుట్టగొడుగుల్లా వెలసిన బెల్టు షాపులను వెంటనే మూసి వేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని నిడిగొండ గ్రామంలో బెల్టు షాపులను మూసి వేయాలని డిమాండ్ చేస్తు సిపిఎం నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సిపిఎం నిడిగొండ గ్రామ మహాసభలో మహేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలసి సామాన్య ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తు నిర్లక్ష్య దోరణిని అవలంభిస స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుత ఉన్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బెల్టు షాపులను మూసి వేయకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలతో పాటు మహిళా సంఘాలను ఏకం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సిపిఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా నామాల యాదగిరి, సహాయ కార్యదర్శిగా కక్కెర్ల రాంనర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు. వంగ సత్తిరెడ్డి, రాజేందర్, బుచ్చయ్య, జ్యోతి, కృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నర్సింహులు, యాదగిరి, ఏల్లేష్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను గౌరవించి నడుచుకోవాలి

## -మంథని కోర్టు మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 07 అక్షరం న్యూస్:

ప్రజలందరూ చట్టాలను గౌరవించాలని మంథని జే. ఎఫ్.సీ.ఎమ్ కోర్టు మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అందరు చట్టాన్ని గౌరవించాలని, మనకు ఉన్న పలు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ప్రవర్తించాలని కోరారు. చట్టాలను ఎవరు అతిక్రమించి భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని కోరారు. యువత చెడు అలవాట్లకు బానిసలు అయి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ బొల్లంపెల్లి రాజు, రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్, బార్ అసోసియేషన్ వైస్ చైర్మన్ రఘోత్తమరెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, బండ మాధురి, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తా

**హైదరాబాద్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్**

గాంధీభవన్‌లో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలు, సామాన్య ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. నేరేడు చర్ల మండలానికి సంబంధించిన భూమి విషయంలో యాదమ్మ అనే వృద్ధ మహిళ మంత్రికి ఫిర్యాదు చేసింది. దీనిపై వెంటనే స్పందించిన తుమ్మల.. సూర్యాపేట కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సూచించారు.

మరోవైపు ముఖాముఖి కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి అర్జీలు పెట్టారు. మొత్తం 95 అర్జీలను మంత్రి తుమ్మల స్వీకరించారు. భూ సమస్యలు, ఉద్యోగాలు, పెన్షన్స్, ఇందిరమ్మ ఇల్లు, పలు సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందాయి. కొన్ని సమస్యలపై వెంటనే కలెక్టర్లతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

రుణమాఫీ కనిపించడం లేదా..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గాంధీభవన్‌కు వస్తే తమ సమస్యలు తీరతాయని ప్రజలు వస్తున్నారని తెలిపారు. "మేం నిత్యం రైతుల్లోనే తిరుగుతున్నాం.. ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే మాకు నిరసన సెగ తాకేది కదా. తెలంగాణ ప్రభుత్వం లాంటి ప్రభుత్వం ఎక్కడైనా ఉంటే చూపించాలి.. అధికారం కోల్పోయిన బాధ ఒకరిది.. అధికారంలోకి రావాలనే బాధ ఇంకొకరిది.. తెలంగాణ రుణమాఫీ మోదీకి కనిపించడం లేదా? 18 వేల కోట్ల రుణమాఫీ బీజేపీకి కనిపించడం లేదా? బీజేపీ పాలిత రాష్ట్రాలలో రుణమాఫీ చేసారా? రుణమాఫీ పూర్తి కాగానే రైతు భరోసా నిధులు వేస్తాం అని స్పష్టం చేశారు.పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళతామని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ కావాలనే ప్రభుత్వంపై విషప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ రుణమాఫీలో ప్రపంచాన్ని మోసం చేసిందన్నారు. ఇప్పటికే 22 లక్షల



మందికి రైతు రుణమాఫీ చేశామని.. ఇంకా 20 లక్షల మంది రైతులకు మాఫీ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# సింగరేణిని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్**

ప్రజాభవన్ లో సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనస్? చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్?ప్రభుత్వం ప్రకటనలే పరిమితం కాకుండా సింగరేణిలో వచ్చిన లాభాల్లో కార్మికులకు బోనస్? ను పండుగ కంటే ముందే ఇచ్చామన్నారు.

సింగరేణి కార్మికుల అన్ని అవసరాలను తీరుస్తామన్నారు.

సింగరేణిలో నిర్మాణాత్మక మార్పులు తీసుకువస్తామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. బీఆర్?ఎస్? ప్రభుత్వం సింగరేణిని నిర్వీర్యం చేసిందన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని... కాంగ్రెస్? ప్రభుత్వం రూ. 400 కోట్లు ఇచ్చి బతికిస్తుందన్నారు. సింగరేణి సేవలను ఇతర రంగాల్లోకి విస్తరించాలన్నారు. కార్మికులకు వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల అభివృద్ధికి కాంగ్రెస్? ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మేం వచ్చాక ప్రతి వ్యవస్థలో మార్పులు తెచ్చాం

బీఆర్?ఎస్? ప్రభుత్వం అరకొరగా పంచితే.. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చిన లాభాలను అధికారికంగా ప్రకటించి కార్మికుల అభివృద్ధికి ఎంత కేటాయిస్తున్నామో... పబ్లిక్? గా ప్రకటించామన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం కార్మికుల్లో లాభాల్లో భాగస్వామ్యం చేసిందన్నారు. 40 వేల మంది కార్మికులు.. మరో 20 వేల మంది కాంట్రాక్ట్? పద్దతిన సింగరేణిలో పని చేస్తున్నారని భట్టి తెలిపారు. సింగరేణిలో బొగ్గు తవ్వకాల ఖర్చును తగ్గించాలన్నారు.

ప్రతి బొగ్గు బావి దగ్గర దసరా పండుగ ముందు కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సింగరేణి భవిష్యత్తును నిర్ణయించే అధికారం కార్మికులదేనన్నారు. కాంట్రాక్ట్? కార్మికుల శ్రమ దోపిడి జరుగుతుందంటూ... వారి జీతాన్ని



పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగరేణి సెగ్మంట్?లలో పైలట్? ప్రాజెక్ట్? యంగ్? ఇండియా స్కూల్స్?ను ప్రారంభిస్తామన్నారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్? విషయాన్ని పరిశీలించి వారికి కూడా న్యాయం చేస్తామన్నారు.

# సింగరేణిని అగ్రగామిగా నిలపడమే మా లక్ష్యం



**విదేశీ కంపెనీలతో సింగరేణి ఉమ్మడి భాగస్వామ్యం**
**నూతన రంగాల్లోకి ప్రవేశం సింగరేణి ఖాళీ ప్రదేశాల్లో ఇకపై గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు**
**సింగరేణి ప్రాంతాల్లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్**
**రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు**
**అత్యాధునిక వైద్య సేవల కోసం**
**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు**
**దసరా సందర్భంగా అన్ని గనుల్లో విందు,**
**ఉత్పాదకత పెంపుదలపై అవగాహన**
**సింగరేణి ఉద్యోగులకు రూ. 796 కోట్ల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో**
**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**
**ఈ నెలలో లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల చెల్లింపు**
**సింగరేణి చరిత్రలోనే అత్యధికం**

**హైదరాబాద్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్**

సింగరేణి సాధిస్తున్న లాభాల్లో కొంత శాతం పక్కన పెట్టి కంపెనీ భవిష్యత్తు కోసం, బహుముఖ వ్యాపార విస్తరణ కోసం ఖర్చు చేయనున్నామని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని సింగరేణిని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో సోమవారం ఉదయం ఆయన సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కుల్ని పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటం తమ ధ్యేయం అని, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. లాభాల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా తాము దాపరికాలు చేయడంలేదని, వచ్చిన లాభాల్లో కొంత శాతం సంస్థ కొత్త గనులు ప్రారంభించడానికి, కొత్త వ్యాపారాలు చేపట్టడానికి వినియోగిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో తమ వంతుగా విశేషమైన సేవ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తిస్తూ తొలిసారిగా లాభాల నుండి ఒక్కొకరికి రూ.5 వేల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు.

లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల రూపాయల చెల్లింపు సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కో కార్మికుడికి 1.90 లక్షల చొప్పున 796 కోట్ల రూపాయలను, దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడికి రూ.93,750 చొప్పున రూ.375కోట్లను, దసరా పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేల చొప్పున 90 కోట్ల రూపాయలను కలిపి కంపెనీ ఈ నెలలో రూ.1261 కోట్ల ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ నెల 3 వ తేదీన పండుగ అడ్వాన్స్ ను ఈ రోజున ప్రజా భవన్ వేదికగా లాభాల వాటా కింద రూ. 796 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీపావళి బోనస్ ను పండుగకు ముందు సింగరేణి చెల్లిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో పాటు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు కూడా ఉంటాయి గనుక సింగరేణి సంస్థ తన మనుగడ కొనసాగించడం కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమలలోకి అడుగు పెట్టబోతోందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు ఇంకా ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపట్టనున్నదని పేర్కొన్నారు. కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో అధునాతన ఉత్పత్తుల పరిశ్రమలు కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నవి ఖాళీ ప్రదేశాలు కావని అవి భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లకు ఆవాసాలు కానున్నాయని ఇవే ఇకపై సింగరేణికి నిధులు సమకూర్చే ఆస్తులని తెలిపారు.

**దసరా సందర్భంగా ప్రతి గనిలో విందు-ఉత్పాదకతపై అవగాహన**

సింగరేణి బాగా పనిచేస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉటుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివృద్ధిని సాధించగలదన్నారు.ార్మికులకు ఈ వాస్తవాలు వివరించడం కోసం దసరాకు ముందు 11వ తేదీన అన్ని గనుల్లో కంపెనీ ఖర్చుతో పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేయాలని అదే కార్యక్రమంలో కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణ చర్యల గురుంచి దృశ్య రూపంలో వివరించాలని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తాను కూడా స్వయంగా కొత్త గనుల కోసం కేంద్రబొగ్గు శాఖ వారితో మాట్లాడానని, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించానని, సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క గని కూడా ఇతరులకు పోకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని ఆయన హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షేమం విషయంలో ఆకాశమే హద్దుగా పనిచేస్తామని ఖర్చు విషయంలో ఎటువంటి ఆంక్షలు ఉండవని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు.

త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పబోతున్నామని, అలాగే సింగరేణి ప్రాంతంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## రామగుండంలో ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, టీకాఫ్ చైర్మన్ మెట్టు సాయికుమార్





**జ్యోతి నగర్ అక్టోబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: రామగుండం పట్టణంలోని పెద్ద చెరువు వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ తో పాటు టీజీఎఫ్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారు విశిష్ట అతిథిగా హాజరయారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చెరువులో చేప పిల్లల్ని వదులుతూ ప్రారంభించారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర మాట్లాడుతూ..

రామగుండం నియోజకవర్గ పరిధిలో చుట్టూరా చెరువులతోపాటు రిజర్వాయర్లు కూడా నెలకొని ఉన్నాయని నియోజకవర్గంలో చేపలు పట్టుకొని జీవనోపాధి పొందుతున్న మత్స్యకార కుటుంబాలన్నింటికీ లబ్ధి చేకూరే విధంగా వారికి ఉచిత చేప పిల్లల పంపిన దగ్గర నుంచి ఎక్స్రేషియా వరకు సబ్సిల మీద లోన్ల విషయంలో గాని ట్రాన్స్పోర్ట్ విషయం గానీ అన్ని విధాలుగా మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుదలకు ఫిషరీస్ చైర్మన్ గా మీరు రామగుండం

నియోజకవర్గ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సభ ముఖంగా మీకు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మత్స్య విభాగం అధికారులు డిడి కధీర్ డిఎఫ్ఓ భాస్కర్,ఫీల్డ్ ఆఫీసర్లు, రవి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు కార్పొరేటర్లు ఆయా విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కొలిపాక నరసయ్య ఉపాధ్యక్షులు సారయ్య డైరెక్టర్లు సుజాత శ్రీకాంత్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దఎత్తున బోనాల సమర్పణ





**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**

-వెల్గటూర్ మండల కేంద్రంలో నవదుర్గదేవి సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నేడు వెల్గటూర్, రాజక్కపల్లె గ్రామాల మహిళలు పెద్దయెత్తున బోనాలు ఎత్తుకొని గ్రామాలలో ఊరేగింపు చేసి దుర్గాదేవికి సమర్పించారు. ఈ బోనాల ఉత్సవాల్లో రెండు గ్రామాల మహిళలు, ఉత్సవ కమిటీ, దీక్షపరులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరించడమే లక్ష్యం

### పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా
### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో రంగంపల్లి ప్రాంతంలోని 11వ వార్డులో టీయుఎఫ్ఐడిసి ప్యాకేజీ 6 ద్వారా 91.50 లక్షల రూపాయల నిధులతో మరియు 8వ వార్డులో శివపురి కాలని రోడ్డు వద్ద 29 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే లక్ష్యం అని అన్నారు రాబోయే రోజుల్లో సుందరీకరణంగా తీర్చిదిద్ది ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నా ఆశయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు



## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఏసిపి



రామగిరి పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 07 అక్షరం న్యూస్

రామగిరి మండలం కేంద్రంలోని సెంటినరి కాలనీ జోన్ వన్ దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా దుర్గామాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్న జైపూర్ ఏసీపీ ఆరె వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఉండాలని మనస్ఫూర్తిగా దుర్గామాతను వేడుకోవడం జరిగింది. అనంతరం జోన్ వన్ దుర్గామాత కమిటీ సభ్యులు జైపూర్ ఏసీపీ ఆరె వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి గారు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోషం జోన్ 1 దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బట్టల పంపిణి...మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్



మెదక్ బ్యూరో, నర్సాపూర్, అక్టోబర్ 06(అక్షరం న్యూస్):

రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది కుటుంబలకు దసరా కానుకగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ చేతుల మీదగా బట్టలు పంపిణీ చేసిన రెడ్డిపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, సురేందర్ గౌడ్, శేఖర్ గౌడ్, నర్సింలు,రాజేష్, రమేష్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రాంలీల ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

**కరపత్రం ఆవిష్కరణ చేసిన ఎస్సై జీ. అనూష**



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 07( అక్షరం న్యూస్ )

విజయదశమిని పురస్క రించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాం లీలా కార్యక్రమం నిర్వహించేందుకై సన్నాహక సమావేశం నిర్వహించారు.అనంతరం ఎస్.ఐ అనూష చే కరపత్రం ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా నిర్వహించే రాంలీల ఉత్సవాన్ని ఈ నెల 12వ తేదీ శనివారం రోజున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించేలా ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభనను తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్ మోలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, తోట కోటేష్, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, చెట్టిపెల్లి కిషన్, కొండ గంగయ్య, ఇప్పన పెల్లి రాజేశం, మోలుమురి రాజేశం, జిట్ట కుమార్, తాడూరి శివకృష్ణ, గుర్రం సమర్, సాయిగణేష్, కొత్తపెల్లి శ్రీనివాస్, అడెపు సురేష్, చెన్న కృష్ణహరి, మోలుమురి అశోక్, అనుమండ్ల శ్రీనివాస్, పాకాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



మెదక్ బ్యూరో, నారాయణఖేడ్, అక్టోబర్ 07(అక్షరం న్యూస్):

నిజాంపేట్ మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామం లో డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘసంస్కర్త ఇతను అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశాడు అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి గా పనిచేశారు సామాజిక రాజకీయ హక్కుల భారతదేశ రాజ్యాంగం వ్యవస్థాపన కోసం కృషిచేసిన నాయకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు రమేష్ చౌహాన్ పండరి రెడ్డి,లింగా రెడ్డి మాజీ ఎంపిటిసి, శివ రాథోడ్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, రాధా కిషన్ సెట్, రఘుపతి రెడ్డి, మరియు శాఖపూర్ గ్రామ నాయకులు మరియు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ చర్ల పోలీస్





**విద్యార్థుల అవస్థలు చూడలేక మావోయిస్టు ప్రభావిత గ్రామమైన బూరుగుపాడులో నూతనంగా పాఠశాల భవనాన్ని నిర్మించిన చర్ల పోలీసులు.**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ చేతుల మీదుగా ఈ రోజు ప్రాధమిక పాఠశాల ప్రారంభోత్సవం.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చర్ల/ 7 అక్టోబర్/ అక్షరం న్యూస్: చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాధమిక పాఠశాల భవనాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రారంభించారు.మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామమైన బూరుగుపాడులో శిథిలావస్థకు చేరిన గుడిసెలో చదువుకుంటున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని గమనించిన చర్ల పోలీసులు వెంటనే శాశ్వత పాఠశాల భవనాన్ని నిర్మించడం జరిగింది.పోలీసులు తమ గ్రామానికి చేసిన సహాయాన్ని చూసి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ గారికి మరియు ఇతర పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలను అభివృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమే లక్ష్యంగా చేసుకొని జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని అన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ,వారిని కనీస సౌకర్యాలకు దూరం చేస్తూ నిషేధిత మావోయిస్టులు తమ స్వార్థ ప్రయోజనాలకు ఆదీవాసీలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.మావోయిస్టు నాయకులు ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఏ చిన్న కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా తెలియజేసారు.కేవలం వారి పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా మీటింగ్ లకు తీసుకెళ్లి మైనర్లను,యువతీయువకులను తమ పార్టీలో చేర్చుకుని వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని కోరారు.చర్ల సిఐ రాజు వర్మ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు గ్రామంలోని పిల్లలందరూ ప్రతిరోజూ హాజరయ్యి బాగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు సాధించే విధంగా గ్రామస్తులంతో బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ ను,స్వీట్స్,పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై నర్సిరెడ్డి సీఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మరియు ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 7 అక్టోబర్ /అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టు సభ్యులకు రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేశారు.చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చెక్కులు అందజేసిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే మావోయిస్టులకు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను,పునరావాస సహాయాన్ని అందించే విధంగా పోలీస్ శాఖ తరపున బాధ్యత తీసుకుంటామని తెలిపారు.కావున నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు,సభ్యులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.సాయి మనోహర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సీఐ రాజువర్మ మరియు ఎస్సై నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఇటీవల లొంగిపోయి చెక్కులను అందుకున్న సభ్యుల వివరాలు.

1).మడివి సోమమ్మఏసునీతఏగంగి భర్త లింగా, పొట్ట మంగు రివార్డ్:4,00,000.

2). మడకం లింగాఏరాకేష్ తండ్రి చుక్కా, పొట్ట మంగు రివార్డ్ : 4,00,000.3). మడివి భద్రయ్యఏభుద్రఏకృష్ణ తండ్రి భీమయ్య, ఎర్రంపాడురివార్డ్ : 4,00,000.4). కట్టం పొజ్జయ్య తండ్రి గంగ, పుట్టపాడు రివార్డ్: 40,000.5). కల్ము బుద్ర తండ్రి దూల, పుట్టపాడురివార్డ్ : 20,000.

# పేదలకు వరం! సీఎం సహాయ నిధి

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.**

శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 7( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై అర్హులైన 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. కవ్వంపల్లి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భాస్కర్, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, నియోజకవర్గ మండల, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# చొప్పదండి పట్టణం లో ట్రాఫిక్ ని నియంత్రించే వ్యవస్థ ఏది?

- ఎన్టీఆర్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా లో ట్రాఫిక్ అస్తవ్యస్థం
- ముఖ్యం గా ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ ని సరిదిద్దే వ్యవస్థ ఉండాలి.
- పోలీస్ చెక్ పోస్ట్ లేదా కంట్రోల్ రూమ్ మాదిరి ఏర్పాటు చేయాలి.
- కొన్ని సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ నిక్రమబద్ధీకరించేందుకు కానిస్టేబుల్, హెూం గార్డ్ ఉండేవారు
- ప్రస్తుతం కూడా అటువంటి వ్యవస్థ వుండాలని కోరుకుంటున్న పట్టణ, మండల ప్రజలు, ప్రయాణికులు






చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 07 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లో ట్రాఫిక్ ని క్రమబద్ధికరించేందుకు ఎటువంటి వ్యవస్తా లేదు. చొప్పదండి పట్టణం లో ముఖ్య కూడల్లు అయిన ఎన్టీఆర్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా లలో ట్రాఫిక్ ని సరి చూసే వ్యవస్థ ఉండాలని ప్రజలు అనుకుంటున్నారు. ముఖ్యం గా చొప్పదండి పట్టణంలో ప్రధాన కూడలి, వాణిజ్య కేంద్రం అయిన ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ ని సరి చూసేందుకు, వాహనాలని సరి అయిన విదంగా వెళ్లేందుకు తగు ఏర్పాట్లు చేయాలనీ పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు.



చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీ గా 2018 లో ఏర్పడింది. అయితే మున్సిపాలిటీ గా ఏర్పడిన చొప్పదండి పట్టణంలో ట్రాఫిక్ ని క్రమబద్ధికరించేందుకు ఎటువంటి ఏర్పాట్లు లేకపోవటం గమనార్హం. కానీ చొప్పదండి మున్సిపాలిటీ గా ఏర్పడక ముందే 2010 సంవత్సరము నుంచి 2018 వరకు ఎన్టీఆర్ చౌరస్తా లో చొప్పదండి పోలీసులు ఒక కానిస్టేబుల్ తో కానిస్టేబుల్ లేకుంటే హెూం గార్డ్ తో ఇక్కడ ట్రాఫిక్ ని సరి దిద్దేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్టీఆర్ చౌరస్తా లో వుండే వారు. వారు ఎన్టీఆర్ చౌరస్తా లో ఉండటమే కాకుండా ఎప్పుడూ చేతిలో మైకు పట్టుకుని వాహనాలు రోడ్డుపై ఆగకుండా ఎప్పటికప్పుడు మైకులో సూచనలు ఇచ్చేవారు.

చొప్పదండి పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తా ప్రధాన కూడలి మాత్రమే కాకుండా ప్రధాన వాణిజ్య కేంద్రము. ఎన్టీఆర్ చౌరస్తా కీ ప్రతి రోజు చొప్పదండి మండలం లోని 16 గ్రామముల నుండి ప్రజలే కాకుండా రామడుగు మండలం లోని వెంకట్రావ్ పల్లి, లక్ష్మీపూర్, కిష్టంపల్లి, దతోజీపేట అలాగే జూలపల్లి మండలం లోని నాగులపల్లి, పెద్దాపూర్, చీమలపేట, తెలుకుంట, జూలపల్లి గ్రామాలనుండి, ధర్మారం మండలం లోని మల్లాపూర్, కమ్మరి ఖాన్ పేట, బంజరు పల్లి నర్సింగాపూర్ గ్రామాల నుంచి ఇలా దాదాపు 25 గ్రామాలనుండి చొప్పదండి లోని ఎన్టీఆర్ చౌరస్తా కీ వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు.

చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తాకీ దగ్గర లోనే తెలంగాణా గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ రెండు బ్రాంచులు, కేడీసీసీ బ్యాంక్ ఇతర ప్రయివేట్ బ్యాంక్ సంస్థలు వున్నాయి. ఈ బ్యాంక్ ల్లో నగదు జమ చేసుకోవటానికి లేదా నగదు తీసుకోవటానికి అలాగే ఏదయినా రుణాలు తీసుకోవటానికి తీసుకున్న రుణాలను చెల్లించేందుకు ఇక్కడికి వస్తుంటారు. అలాగే రైతులు కూడా బ్యాంక్ లకి వస్తుంటారు. ఎన్టీఆర్ చౌరస్తా కీ సమీపంలోనే వివిధ కిరాణము దుకాణం లు, వస్త్ర దుకాణం లు, వివిధ రకాల పండ్లు, కూరగాయల దుకాణం లు, వివిధ రకాల మొబైల్ షాపులు బేకరీలు వున్నాయి. వీటన్నింటిలో ఏదయినా వస్తువును తీసుకునేందుకు ప్రతి రోజూ చొప్పదండి లోని ఎన్టీఆర్ చౌరస్తా కీ వస్తుంటారు. అంతే కాకుండా ఎన్టీఆర్ చౌరస్తా కీ దగ్గర లోనే వ్యవసాయ మార్కెట్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లు కూడా వున్నాయి. చొప్పదండి మండలం, చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ మార్కెట్ కీ వస్తుంటారు. ఈవిధంగా వివిధ రకాల అవసరాల కొరకు చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా కీ ప్రజలు సొంత వాహనాలలో ద్విచక్ర వాహనం లలో, ఆటోలలో రావటం వలన ఎన్టీఆర్ చౌరస్తా లో ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు సందడి సందడి గా ఉంటుంది. అయితే ఎన్టీఆర్ చౌరస్తా లోనే కరీంనగర్ వైపు వెళ్లే బస్సులు, ధర్మారం, లక్షేటిపేట వైపు వెళ్లే బస్సులు ఆగే దగ్గరే ఆటోలు కూడా ప్రయాణికుల కొరకు రోడ్డు మీదనే నిలిపి ఉంచటం వలన ట్రాఫిక్ కీ ఇబ్బంది అవుతుంది. అలాగే బస్సులు కూడా రెండు వైపులా ఎదురు ఎదురుగా దగ్గర దగ్గరగా ఆపి ఉంచటం వలన కూడా బస్సు లు ఆపి ఉంచినప్పుడు రోడ్డుపై ఇతర వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది అవుతుంది.

పండుగల రోజుల్లో అయితే వివిధ రకాల సరుకులు, పండ్లు, పూలు కొనుక్కునేందుకు ఎన్టీఆర్ చౌరస్తా కీ ప్రజలు రావటం వలన ఎన్టీఆర్ చౌరస్తా లో విపరీతమైన రద్దీ ఏర్పడుతుంది.

ముఖ్యం గా రద్దీ సమయాలలో, పండుగల సమయాలలో ట్రాఫిక్ తో చాలా ఇబ్బంది అవుతుంది.

కావున ఇప్పటికి అయినా చొప్పదండి పోలీస్ వారు ఎన్టీఆర్ చౌరస్తా లో, అంబేద్కర్ చౌరస్తా లో లేదా ముఖ్యం గా ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ ని నియంత్రణ చేసేందుకు కానిస్టేబుల్ ని విధుల్లో ఉంచి ట్రాఫిక్ ని కంట్రోల్ చేసే విదంగా ఏర్పాట్లు చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ ని కంట్రోల్ చేసేలా ఏర్పాటు చేసినట్లు అయితే ఎన్టీఆర్ చౌరస్తా లో వెళ్లే వాహనదారులు అతి వేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెలుతారు, అలాగే ఇష్టా రీతిన వాహనాలను నిలిపి ఉంచేందుకు కూడా భయపడుతారు.

అలాగే యువకులు కూడా బైక్ లు అతి వేగంగా వెళ్ళందుకు కూడా భయపడుతారు. పోలీసులు చౌరస్తా లో వున్నారనే భయం తో ర్యాష్ డ్రైవింగ్ చేయాలంటే భయం ఏర్పడుతుంది.

కాబట్టి ఇకనైనా చొప్పదండి పోలీసులు ఎన్టీఆర్ చౌరస్తా లో ట్రాఫిక్ ని, వాహనాల ను క్రమబద్ధీకరించేందుకు ఒక కానిస్టేబుల్ ను విధుల్లో ఉంచి చెక్ పోస్ట్ లేదా కంట్రోల్ రూమ్ తరహా లో ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# రాజకీయ పార్టీలకతీతంగా ఎమ్మెల్సీ బరిలో..!

### ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 07(అక్షరం న్యూస్):

మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించి శాసన మండలికి పంపిస్తే ఉద్యోగ, నిరుద్యోగుల తరపున గొంతు వినిపిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ స్థానిక ఎస్ ఆర్ కె పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రాస్మా మాజీ అధ్యక్షులు, ముఖ్య సలహాదారుగా వివిధ సంఘాలలో పనిచేసిన అనుభవంతో, గతంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. బిఆర్ఎస్ టికెట్ ఇస్తానని చివరి నిమిషంలో అప్పటి రాజకీయ సమీకరణ నేపథ్యంలో తనకు టికెట్ కేటాయించలేదన్నారు. కాగా పోటీ నుండి తప్పుకోవడం జరిగిందని, గతంలో జరిగిన పొరపాటు పునరావృతం కాకుండా ఈసారి పార్టీలకతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండబోతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రతిరోజు అన్ని రంగాలలో పనిచేస్తున్న పట్టభద్రులను కలుస్తూ సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు.గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోవడంలేదని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదని,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని ఆరోపించారు. ఉద్యోగులకు పెన్షన్ ఇతర బెనిఫిట్స్ అందడం లేదని తాను శాసనమండలిలో వారి తరపున పోరాడుతానని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అందక పోవడంతో విద్యార్థుల చదువులపై ప్రభావం పడుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నామని, ఎమ్మెల్సీగా గెలుపొందగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభద్రులందరూ నవంబర్ 6 లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి, బుర్ర రాజేందర్, సమ్మిరెడ్డి, నరసింహారెడ్డి, దస్తరి ఉమామహేశ్వర్, రమేష్, మల్లేష్, శ్రీధర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ట్రెజరర్ రంగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇకనుండి రూప్ నారాయణపేట గ్రామానికి బస్సు సౌకర్యం



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 07 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని రూప్ నారాయణపేట గ్రామానికి ఇకనుండి బస్సు సౌకర్యం రానుంది ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో కరీంనగర్ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు ట్రయల్ రన్ చేశారు కరీంనగర్ నుండి వయా పోత్కపల్లి నుండి రూట్ నారాయణపేట బస్సు సౌకర్యం రానుంది దీంతో ఇంత కాలం బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు రూపు నారాయణపేట గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే విజయరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎయిడ్స్ నియంత్రణపై ఆరోగ్యశాఖ అవగాహన



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 07 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్-2024 లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని ఉదయ్ నగర్ లో డోర్ టు డోర్ కరపత్రాలతో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ జి శంకర్ హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్ హెచ్ పి నవ్య ఏఎన్ఎం శైలజ అభిరామ్ పాల్గొన్నారు

## మద్నూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వం నిర్వహణ



మద్నూర్ /అక్టోబర్ 07(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నిర్వహణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు తుకారం తెలిపారు. ఈ కార్యక్రమం కామారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్ష్యురాలు మాజీ ఎమ్మెల్యే అరుణ తార బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు పండిత్ రావు పటేల్, రామ్ పటేల్ ఆధ్వర్యంలో సభ్యత్వం నిర్వహించడం జరిగింది. బీజేపీ పార్టీ అధ్యక్ష్యురాలు అరుణ తార మాట్లాడుతూ జుక్కల్ నియోజక వర్గం తో పాటు కామారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతం కొరకు బీజేపీ పార్టీ సభ్యత్వం ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలు తదితర అంశాలు ప్రజల కు అవగాహన కల్పించి బీజేపీ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు ఒక సైనికులుగా కర్తవ్యం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యువకులు, బీజేపీ అభిలాషులు అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది. సభ్యత్వ కార్యక్రమం లో తులావార్ సంతోష్, బాల కిషన్, కంచిన్వార్ యాదవ్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



మద్నూర్ / అక్టోబర్ 07(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

బిచ్కుంద మండలం పెద్ద తక్కడ పల్లి గ్రామానికి చెందిన మహాదన్ గైని గంగారాం తండ్రి లక్ష్మయ్య కు ఇచ్చిన భూమిని కొందరు అక్రమంగా రిజిష్టర్ చేసుకున్న విషయాన్నీ అంబెద్కర్ సంఘం సభ్యులు ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ కు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని బోగాడా మీద సాయిలు తెలిపారు. ప్రభుత్వ సహాకారం తో దళిత కుటుంబానికి చెందిన వారికి సర్వే నంబర్ 11 లో 34 గుంటలు సాగు చేసి కుటుంబ పోషణ కొరకు ఇవ్వడం జరిగింది.డాక్యుమెంట్ నెంబర్ 1794/2001లో ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అట్టి భూమి లో నుండి ధరణిలో 34 గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకొని సదర్ బాధితుడికి తెలియకుండా దానినీ అమ్ముకొని ముగ్గురు చేతులకు మారడం జరిగింది. భూమి హక్కుదారడికి తెలియకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్య తీసుకొని తన భూమిని తనకు ఇవ్వాలని కోరుతూ అంబేద్కర్ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారిని కలిసి కోరడం జరిగింది. దానికి స్పందించిన కమిషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ గారికి ఫైల్ పంపి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వెంటనే స్పందించినటువంటి చైర్మన్ గారికి సంఘం తరఫున మరియు గంగారం గారి తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాం.ఇలా ఎన్నో భూములను పట్టాదారులకు తెలియకుండ ధరణి లోపాలతో భూములను ఆక్రమించి వేరే వారికి అమ్ముకుంటున్నటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని దానికి సహకరించిన రిజిస్ట్రేషన్ అధికారులపై కూడా చర్య తీసుకోవాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తల గంగారం గారు కోరారు. చైర్మన్ గారిని కలిసిన వారిలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు గారు జిల్లా గౌరవ అధ్యక్షులు బొగడ మీది సాయిల్ గారు పాల్గొన్నారు

## బుద్ధ విగ్రహ ప్రతిష్టపనకు విరలాలు అందజేత



మద్నూర్ / అక్టోబర్ 07(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ గ్రామానికి చెందిన కాంబ్లె గంగాధర్ బుద్ధ విగ్రహ ప్రతిష్టపనకు విరలాలు అందజేయడం జరిగిందని మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ తెలిపారు. సోమవారం రోజున బుద్ధ విహార కమిటీ సభ్యులు మద్నూర్ గ్రామానికి చెందిన కాంబ్లె గంగాధర్ కోటగిర్ మండల తహసీల్దార్ గా విధులు నిర్వహించడం జరుగుతుంది. తహసీల్దార్ గంగాధర్ కు విగ్రహ ప్రతిష్టపన యొక్క విషయాన్నీ తెలియజేశారు. తక్షణమే గంగాధర్ విగ్రహ ప్రతిష్టపన కొరకు 80,000 (ఏనాబై వేల ) రూపాయలు కమిటీ సభ్యులకు అందించి అందరి మన్నాలను పొందటం జరిగింది. విగ్రహ ప్రతిష్టపన కమిటీ సభ్యులు తహసీల్దార్ గంగాధర్ కు ఆశీర్వాదలు అందిస్తూ ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, కాంబ్లె పవన్, మనోజ్ కుమార్, దత్తు మహారాజ్, సుభాష్, నర్సింగ్, కరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాలలో కొత్తమేడిపల్లి గోతికోయ గిరిజనులకు వన్య ప్రాణుల రక్షణ ప్రజలకు అవగాహన..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7( అక్షరంన్యూస్)

వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగాసోమవారం కొత్తమేడిపల్లి గోతికోయ గిరిజనులకు వన్య ప్రాణుల రక్షణ మరియు అడువుల పరిరక్షణ మీద అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిని శ్రీమతి ఉమ, %ణఎ. =శీ% శ్రీను మరియు తల్లాడ, కల్లూరు సెక్షన్ సిబ్బంది, బేస్ క్యాంపు మరియు స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.కావున మీడియ మిత్రులకు తెలియజేశారు.

## గ్రామంలోనెలకొనిఉన్నకరెంటుసమస్యలను వెంటనేపరిష్కరించాలి

ప్రజావాణిలో విద్యుత్తు డి ఈ కి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు





కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ అక్టోబర్ 7/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని5వ వార్డు గండిమాసానిపేట్ లోఉన్న ట్రాన్స్ ఫార్మర్ పై అధికలోడ్ పడటంవల్ల త రుచుఫ్యూజ్ పోయిఇండ్లలో తీవ్ర ఇబ్బందు లను ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు సో మవారం ప్రజావాణిలో విద్యుత్ డి ఈ విజ యసారథి కివినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా గండి మాసానిపేట గ్రామానికి చెందిన కుచలకంటి శంకర్ బీజెవైఎమ్ ప ట్టణఅధ్యక్షుడుఅట్కరి బబ్లుమాట్లాడుతూ ఒకే ట్రాన్స్ఫార్మర్ నుండి గ్రామంలోని ఇండ్ల తో పాటువ్యవసాయానికి కూడాకరెంట్ స రఫరా జరుగుతుందని వ్యవసాయానికి స రఫరా అయ్యే కరెంటు వల్లఅధిక లోడ్ తో తరచూఫ్యూజ్ ఎగిరిపోయి కరెంటు సరఫ రాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని దీ నిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయానికి అ దనపు ట్రాన్స్ఫార్మర్ బిగించాలని కోరారు గ్రామంలో చాలాచోట్ల విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతున్నాయని కొన్నిస్తంభాలకు సపో ర్ట్ వైర్లు లేక ప్రమాదకరంగా మారాయని వా టిని కూడా సరి చేయాలని కోరారు గ్రామం లోని వీధులలో నిరుపయోగంగా ఉన్న ఇ నుప స్తంభాలను వెంటనేతొలగించాలని వ ర్షం కురిసినప్పుడు ఇనుపస్తంభాలకు కరెం టు సరఫరా అయి ప్రమాదం చోటు చేసుకు నే అవకాశం ఉందని అన్నారు గ్రామ శివా రులోని పంట పొలాలలో కూడా ఎన్నో స్తం భాలు పూర్తిగావంగిఎప్పుడుపడిపోతాయో తెలియని ప్రమాదకర స్థితిలో ఉన్నాయని ప్రమాదాలు చోటు చేసుకోక ముందే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించివాటినికూడాసరిచేయాల ని కోరారు గండి మాసానిపేట గ్రామానికి లై న్ మెన్ లేక గ్రామస్తులురైతులు తీవ్రఇబ్బం దులను ఎదుర్కొంటున్నారని వెంటనే పర్మి నెంట్ లైన్ మెన్ ను నియమించాలని కో రారు దీనిపై స్పందించిన విద్యుత్ డిఈ వి జయ సారథి అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి .....





జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 7( అక్షరంన్యూస్)

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన శీలం లక్ష్మి తన భర్త అనారోగ్య కారణంతో మరణించారని, దళిత బంధు యూనిట్ క్రింద 2022 సెప్టెంబర్ లో గొర్రెల షెడ్డు వేశామని, గొర్రెలు ఇప్పటి వరకు రాలేదని, తనకు గొర్రెలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ,ఎస్సి కార్పొరేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రఘునాథపాలెం మండలం వి.వి. పాలేం గ్రామానికి చెందిన కొల్లి ఉపేంద్రయ్య తనకు 2020-21 లో మంజూరు చేసిన ఎస్సి స్వశక్తి యూనిట్ సబ్సిడీ డబ్బులు ఇప్పటి వరకు రాలేదని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సి కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు తమకు 5 నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, ప్రస్తుతం కొన్ని పంచాయతీలలో రెండు, మరికొన్నిటీలో ఒక నెల జీతం చెల్లిస్తామని చెప్పారని, మా యందు దయతలచి దసరా లోగా అన్ని నెలల జీతాలు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ గ్రామంలోని జనరల్ ఫండ్ వివరాలు పరిశీలించి మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు పూర్తి స్థాయిలో చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైరా పట్టణం 10వ వార్డు గండగలపాడు కు చెందిన ఎం. సైదులు, తన భార్య రాజ్యలక్ష్మి పుట్టుకతో దివ్యాంగురాలని, గత 13 ఏండ్లుగా నడుం పడిపోయి మంచెంలో ఉంటుందని, తన భార్యకు సదరం సర్టిఫికెట్ అందించాలని దరఖాస్తు చేసుకోగా, డిపిఎం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం రూరల్ మండలం పెద్దతండకు చెందిన డి. ఉపేందర్, సాగర్ పంట కాలువ అప్రోచ్ కెనాల్ ద్వారా రైతుల పొలాలకు నీరు అందించే కాలువను ఇష్టం వచ్చినట్లుగా కబ్జా చేశారని, ఈ కాలువకు పునర్జీవం కల్పించి నీరు పడే విధంగా చేయగలరని పెద్దతండా గ్రామ ప్రజలు కోరగా, ఈఈ ఇరిగేషన్ శాఖకు రాస్తూ పరిశీలించి నివేదిక రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కోశాధికారిగా జిల్లాలో సేవలు అందించిన వి. సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్ష రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య , కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖల వసతి గృహాలకు సంబంధించి నివేదికలు సమర్పించాలి..

**సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపన కు ఏర్పాట్లు చేయాలి...**

**ఉపముఖ్యమంత్రి సమీక్ష, సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల శంఖుస్థాపన లపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7( అక్షరంన్యూస్)

మంగళవారం ఉపముఖ్యమంత్రి సమీక్ష కు , ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులతో ఉపముఖ్యమంత్రి సమీక్షపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం ఉపముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారని, నివేదికలు సిద్ధంచేసి సమర్పించాలని అన్నారు. అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించి ఒకే ఫార్మాట్ లో నివేదిక ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్ని వసతి గృహాలు ఉన్నవి, ఏ ఏ ప్రదేశాల్లో ఉన్నవి, స్వంత భవనమా, అద్దె భవనామా, సమస్యలు సంగ్రహంగా పొందుపర్చుతూ నివేదికలు సిద్ధం చేయాలన్నారు.

ఈ నెల 9న డిఎస్సి ఉద్యోగ నియామకపత్రాలను హైదరాబాద్ లో సీఎం చేతుల మీదుగా అందుకోవడానికి జిల్లా నుండి ఎంపికయిన వారిని హైదరాబాద్ తీసుకొని వెళ్లుటకు బస్సుల ఏర్పాటుకు కార్యాచరణ చేయాలన్నారు. 500 మందికి పైగా ఎంపికయిన వారు జిల్లా నుండి ఉన్నందున తదనుగునంగా బస్సుల ఏర్పాటు ఉండాలన్నారు.ఈ నెల 11న జిల్లాలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల నుండి విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల కు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటుచేసి, చర్చ జరగాలన్నారు.

దళితబంధు గ్రౌండింగ్ యూనిట్లలో దారిమళ్ళిన యూనిట్ల విషయమై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. దారిమళ్లిన యూనిట్ వివరాలు, లబ్దిదారుడు, యూనిట్ ఇప్పుడున్న వారి వివరాలు, తీసుకున్న చర్యలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు.

ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రేష్ఠ, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి/ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి..
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన..
- సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధృవీకరించాలి..
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి..
- సన్న రకాల ధాన్యాన్ని ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు..
- ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

ఖరీఫ్ 2024-25 సీజన్ లో జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖరీఫ్ సీజన్ 2024-25 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో అంచనా ప్రకారం 3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం, లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయబోతున్నామని అన్నారు.

సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందనే అంచనాతో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధృవీకరణ చేసి కొనుగోలు కేంద్రాల మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సన్న రకం, దొడ్డు రకం ధాన్యం దిగుబడి అంచనాలను బుధవారం నాటికి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యానికి, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మూడు, నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఒక మండల స్థాయి అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించామని అన్నారు.

మండల స్థాయి అధికారులు వారి పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించి స్థలం అనుకూలత, మౌళిక వసతులు (వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్), గన్ని సంచులు నాణ్యత పరీశీలన చేయాలని అన్నారు. ప్రతి రోజు మండల అధికారులు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియ తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.

ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్ ఏర్పాటుచేసి, దానిపై సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు 24 గంటలలో తరలించాలని, లేని పక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని, ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోను తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై మండల ప్రత్యేక అధికారికి సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సరిహద్దుల నుంచి మన జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు, నీడ మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన మేర శిక్షణ అందిస్తామని అన్నారు. ఐకెపి కేంద్రాలు తేమ యంత్రాల పనితీరు పరిశీలించి అవసరమైతే నూతన యంత్రాల కోసం డి.ఆర్.డి.ఓ. కు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

పి.ఏ.సి.ఎస్ సంబంధించి కొనుగోలు కేంద్రాలకు తప్పనిసరిగా 2 నుంచి 3 ఎకరాల స్థలం అందుబాటులో ఉండాలని అన్నారు. సన్న, దొడ్డు రకం కొనుగోలు నిమిత్తం వేరు వేరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నూతన కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ఇంచార్జి అదనపు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఆదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపీవోలు లు, డిపిఎం లు, కొనుగోలు కేంద్రాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 10 లోపు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి.....

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కే. రవి బాబు**



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కే. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 3 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 2 మ్యాథ్స్, 2 పొలిటికల్ సైన్స్ అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యా కమీషనర్ అనుమతించారని తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఫారంతో పాటు, టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మార్క్ మెమో, ప్రొవిజనల్ సర్టిఫికెట్స్, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత ధ్రువీకరణ పత్రం లేదా 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు జత చేస్తూ అక్టోబర్ 10 వ తారీఖు సాయంత్రం ఐదు గంటల లోపు కలెక్టరేట్ లో ఉన్న ఇంటర్మీడియట్ జిల్లా శాఖ కార్యాలయం నందు సమర్పించాలని, మల్టీజోన్ వన్ కు సంబంధించిన వారు మాత్రమే ఇట్టి పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మార్కుల మెరిట్ ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని, ఇతర వివరాలకు %ఙఙఙ.నిష్ఠుఎఝవే.వశ్రీఖఅ-స్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ పరిశీలించాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్టోబర్ 8న ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభం.....

జిల్లా మత్స్య అధికారి రాజ నర్సయ్య

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

నేడు (మంగళవారం) ఉదయం 9 గంటలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా వంద శాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, జిల్లాలోని మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓదెల గ్రామంలో ఓదెల 2 సినిమా యూనిటీ సందడి

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 07(అక్షరం న్యూస్) ఈ సందర్భంగా సోమవారం ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ముందుగా చేరుకొని సంపత్ నంది స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఓదెల గ్రామంలో మరియు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో హీరోయిన్ తమన్నా శివ భక్తురాలుగా శివశక్తిగా అవతారంతో సోమవారం సినిమా షూటింగ్ జరిగింది గ్రామంలో మరియు మల్లికార్జున స్వామి ఆలయ మర్రిచెట్టు ఊడల కింద ఒక శివ శక్తిగా దర్శనమిస్తూ ఆపదలో ఉన్న పాపను కాపాడుతూ ఆలయంలో శివ స్నానం చేసి కఠోరమైన దీక్ష తో ఆలయంలో స్వామివారికి అనేక పూజలు చేస్తూ కనిపించారు ఈ సినిమాకి అశోక్ తేజ దర్శకత్వం సంపత్ నంది రచించిన తెలుగు భాష సూపర్ నేచురల్ థ్రిల్లర్ ఈ చిత్రంలో యువ నాగ మహేష్ వంశీ గగన్ విహారి సురేందర్ రెడ్డి, భూపాల్ మరియు పూజా రెడ్డి తో పాటు తమన్న బాటిల్ హెబ్బా పటేల్ వశిష్ఠ ఎన్ సింహా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీం వర్క్ పథకాలపై డి మధు నిర్మించగా సౌందర్యరాజా చాయ్ గ్రహణం మరియు సంగీతం బి అంజనీష్ లోక్నాథ్ అందించారు ఈ సినిమా షూటింగ్ ఇంకా రెండు రోజులపాటు జరగదు

## ఖమ్మం ఎక్సైజ్ పోలీసుల బతుకమ్మ వేడుకలు..

**సే నో డ్రగ్స్ ప్లకార్డులతో వినూత్న బతుకమ్మలు..**




ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

బతుకమ్మ ఆడడం అందరూ మహిళలు చేస్తారు.. బతుకమ్మ పండుగ అంటే తొమ్మిది రోజులపాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ఆటలు ఆడి పాటలు పాడుతారు. కానీ ఖమ్మంలో.. ఎక్సైజ్ మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడారు. అందరిలాగానే బతుకమ్మను ఎక్సైజ్ మహిళా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ ప్రజలకు పలు సందేశాలను.. అందిస్తూ బతుకమ్మను ఆడడం కొసమెరుపు. సే నో డ్రగ్స్ అంటూ పూలతో కూడా 1098, డయల్ నెంబర్ కు 24/7 పూలతో డెకరేట్ చేసి బతుకమ్మ ఆడడం కోసం మెరుపు. బతుకమ్మ ఆటలో మహిళా కానిస్టేబుల్స్, మహిళా ఎక్సైజ్ సిబ్బంది వినోద్ నగర్ రీతిలో బతుకమ్మ ఆడడం పట్ల డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ లు అభినందించారు.

# కుటుంబాల సంఖ్య నిర్ధారణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

- **సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్**
- **ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్టు వివరాలు పక్కాగా నమోదు చేయాలి**
- **ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పై రివ్యూ నిర్వహించిన సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్**



పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ -07 అక్షరం న్యూస్‌బీ

రాష్ట్రంలో ఉన్న కుటుంబాల సంఖ్యను నిర్ధారించుకునేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ సర్వే చేపట్టిందని, పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను రాష్ట్రం అంతా ఈ సర్వే జరుగుతుందని సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ అన్నారు.సోమవారం సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రాంతాలు, పైలెట్ ప్రాజెక్టు సర్వే నిర్వహణకు రూపొందించిన బృందాలు, ఇప్పటివరకు చేసిన సర్వే వివరాలు, ఎదురవుతున్న సవాళ్లు మొదలగు అంశాలను సీఎం ఓ.ఎస్.డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో లిసీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్‌లి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు క్రింద పెద్దపల్లి ఎంపిక చేసిన ప్రాంతాల్లో 1127 కుటుంబాలు ఉంటాయనే ప్రభుత్వ రికార్డులు ఉంటే, 1700 కుటుంబాలు ఉంటాయని జిల్లా యంత్రాంగం భావిస్తే , చివరికి 2047 కుటుంబాల వివరాలను సర్వే ద్వారా వివరాలు స్వీకరించడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు సర్వే లో కుటుంబంలో కొంతమంది సభ్యుల ఫోటో లేకపోయినప్పటికీ వివరాలు సేకరించాలని, ఫ్యామిలీ ఫోటో తప్పనిసరి కాదు అని, ఒక సభ్యుడు ఒకే కుటుంబంలో చోటు లభించేలా చూడాలని అన్నారు. ఒక కుటుంబ సభ్యుల ఫోటోలు మరో కుటుంబానికి పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కట్టుదిట్టంగా జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డి.పి.ఓ.వీర భూచయ్య , జడ్పీ సీఈవో, పెద్దపల్లి ఆర్. డి. ఓ. గంగయ్య , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-07 అక్షరం న్యూస్

ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామ్ ప్రసాద్ లాల్,అరుణశ్రీ తో కలిసి కలిసి పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (14 ) దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామం సబ్-స్టేషన్ ఏరియా కు చెందిన కే.పరమేష్ పెద్దపల్లి ప్రగతి నగర్ ఏరియా బజాజ్ షోరూం ముందర ఒక పిచ్చి యువతీ ఉంటుందని, ఆమె ను పిచ్చి ఆసుపత్రి తరలించి చికిత్స అందించాలని, మిగిలిన అడుక్కునే వారిని కట్టడి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి స్టేజ్ 2 ఫేస్ 1 లో భాగమైన నంది మేడారం పంప్ హౌస్ లో 9 సంవత్సరాల టెక్నికల్ సిబ్బంది గా పనిచేస్తున్న 9 సిబ్బంది తమకు కనీస నిలబెతనంతో కూడిన భద్రత కల్పించి రెగ్యులర్ డ్యూటీలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఇరిగేషన్ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జగిత్యాల జిల్లా నివాసి అయిన ఎం.సత్యవతి ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి శివారులోని సర్వే నెంబర్ 194అ/12/1 లో ఉన్న 8 గుంటల తన తల్లి మరణించిన తర్వాత విరాసత్తు పెట్టుకోగా 6 గుంటలు మాత్రమే తన పేరు మీద నమోదు అయిందని, మిగిలిన 2 గుంటలు కూడా తన పేరుపై నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ధర్మారం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా నివాసి ఏ.ప్రసాద్ తన పేరు మీద, భార్య పేరు మీద మొత్తం 1,86,541 రూపాయల క్రాప్ లోన్ ఉందని, ఆధార్ పేరు, బ్యాంకు ఖాతా పేరు వేరుగా ఉన్నాయనే కారణంతో పంట రుణమాఫీ ఆపారని, కానీ పేర్లలో ఎలాంటి స్పెల్లింగ్ మిస్టేక్స్ లేవని , అన్ని డాక్యుమెంట్లలో ఒకే విధంగా పేరు ఇంటి పేరు సరిగ్గా ఉన్నాయని, దయచేసి తమ సమస్యను పరిష్కరించి రుణమాఫీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు దరఖాస్తులను త్వరగా పరిశీలించాలి**
- **ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ -07 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పక్కా కార్యచరణతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణలు కార్పొరేషన్ పరిధిలో మనకు వచ్చిన ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, దరఖాస్తుదారులను నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన సమాచారం సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్.ఎఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లే ఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో వెంకటరమణ ఏజెన్సీస్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 7 (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణంలోని ఖమ్మం వెళ్లే రోడ్ లో ఉన్న వెంకటరమణ ఏజెన్సీస్ పెట్రోల్ బంకును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రారంభించారు. తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి దైత రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బంకును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించి వారి మన్నలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, మారెళ్ళ మల్లికార్జున రావు, మాజీ ఎంపీటీసీ తాళం జోసెఫ్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ బొడ్డు రామ్ లక్ష్మణ్, దీవెల కృష్ణయ్య, కటికి కిరణ్ కుమార్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, జీ ఆర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609